ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 22, ఆగష్టు 2024 | 16 పేజీలు




## రూ.2లక్షల పైచిలుకు రైతులకు రుణమాఫీ

వచ్చే క్యాబినెట్‌లో ప్రతిపాదన

ఇప్పటికే 41.78 లక్షల అకౌంట్లకు రూ.31వేల కోట్లు జమ

వ్యవస్థలన్నీ నాశనం చేసిన పార్టీ బీఆర్ఎస్

ఆందోళనలతో లబ్ది పొందాలనుకోవడం వికృత చేష్టలు

అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ

విలేకర్ల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2వ పేజీలో...

# మాయమైపోయాడమ్మ మాజీ మంత్రి..

# పువ్వాడ అజయ్



2 లో..

### బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన, అంతర్మథనం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** అధికారం ఉన్నప్పుడు పదవులు అనుభవించి... తన ఒంది మాగదులకు పదువులు ఇప్పించి... అనుచరులకు అడ్డు అదపులేని పెత్తనాలు ఇచ్చి... జిల్లాకు పీఠాధిపతిగా వ్యవహరించి... నేడు మోహం చాటేయ్యడంతో బిఆర్ఎస్ శ్రేణులు మీకు తగునా అంటూ పువ్వాడను బహిరంగంగానే విమర్శి స్తున్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రవాణాశాఖ మంత్రిగా జిల్లాలో బిఆర్ఎస్ అంతా తానై తారా జువ్వాలా ఎదిగారు.

మీకు తోడుగా ఉంటా, మీ వెన్నంటే ఉంటా... మీపై ఈగ వాలనివ్వను... అజయ్‌ఖాన్‌గా కాపు "కాస్తా"...! మీ కష్టాల్లో పాలుపంచుకుంటా... మీ పాదాలకు ముళ్లు గుచ్చుకుంటే ... పంటితో తీసేస్తా...! ప్రత్యర్థులు కనుచూపు మేరలో కూడా మీ వైపు చూడకుండా చేస్తా... ఎమ్మార్వో, పోలీస్‌స్టేషన్‌లకు మీరు వెళ్తే... నేను వచ్చినట్లే,,, నాకేదైతే అధికారులు గౌరవిస్తారో, అదే విధంగా మీకు ఇస్తారు. కాదంటే ఆదిలాబాద్ చిట్టడవుల్లోకి బదిలీ చేయిస్తా...! అంటూ ఉత్తర ప్రగల్భాలు పలికిన బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి పువ్వాడ సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తదనంతరం మాయమయ్యి పోవడంతో... జిల్లాలోని గులాబీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతిన్నది.

## ఇన్ఫార్మర్ నెపంతో మహిళను హత్య చేసిన మావోయిస్టులు

-చెన్నాపురం అటవీ ప్రాంతంలో ఘటన

-ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట లేఖ విడుదల

2లో...






### నేలకొండ పల్లిని పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యం

-మంత్రి పొంగులేటి

8వ పేజీలో...







# మాయమై పోయాడమ్మ మాజీ మంత్రి అజయ్

(మొదటి పేజీ తరువాయి..)

తన అనుమతి లేకుండా తాను మంత్రిగా ఉండగా, ఎంపీలు ఎవ్వరూ గీతాదాటి ప్రవేశించరాదని లక్ష్మణరేఖను గీశాడు. అధికారం ఉండగా బిఆర్ఎస్ పాలనలో అజయ్ మంత్రిగా ఉన్నప్పుడు వీధులు వెంబడి, నాలుగు చక్రాల బండిపై ఉల్లిగడ్డలు అమ్మిన చిరు వ్యాపారి, ఇసుకదందాలో కోట్లకు పడగలెత్తాడు. ఆటో నడిపినోడు పార్టీని నడిపించే నాయకుడయ్యాడు. ఆటోలో అక్రమ వ్యాపారాలు చేసినోడు, కారు స్టీరింగ్ పట్టుకున్నాడు. మంత్రి ఎక్కడికి వెళ్లినా, రెడ్ కార్పెట్ వేసి రంగు రంగుల పూల వర్షం కురిపించడంలో అనుయాయులు పోటీపడేవారు. పార్టీ పేరుతో మద్యం, మట్టితో పాటు ప్రకృతి సహజ సంపదను దోచుకునోళ్లు సైతం కనిపించడం లేదు. కొందరూ కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పనిచేసి జేబులు నింపుకున్న వారు సైతం నిక్షబ్దంగా మిగిలిపోయారు. మాజీ మంత్రి అనుచరులు జిల్లాలోని పాలేరు నుంచి పినపాక వరకు 10 నియోజకవర్గాల్లో హవా నడిపించారు. మీకు అండగా ఉంటాం. మీకు "కాపు" కాస్తానని వాగ్దానాలు ఇచ్చిన మాజీ మంత్రి కనిపించకపోవడంతో ఆ పార్టీ కార్యకర్తల్లో నిస్తేజం నిండిపోయింది. ఆయనకు జై కొట్టిన అనుచరగణం కాంట్రాక్టులు పొంది, ఆర్థికంగా లబ్దిపొందిన వాళ్లు సైతం... కొందరు పక్క పార్టీల్లో చేరడంతో పాటు, మరికొందరు మొఖం చాటేస్తున్నారు. దీంతో అధికారంలో ఉన్నన్ని రోజులు ఈ జిల్లాకు నేనే బాసునంటూ, వెలుగొందిన నాయకుడు కనిపించకపోవడం ఆయన అనుచరగణం పక్క చూపులు చూడటంతో... పార్టీ శ్రేణులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ సంధిస్తున్న విమర్శలకు సమాధాన చెప్పేవాళ్ళు లేకపోవడంతో బిఆర్ఎస్ క్యాడర్ అంతర్మథనంలో పడింది. అప్పుడప్పుడు జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మినహా అధికార పక్ష విమర్శలకు మిగిలిన వారెవ్వరు స్పందించడం లేదు. ప్రధానంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నోరు తెరవకపోవడంతో... కార్యకర్తలకు ఇచ్చిన భరోసాను మర్చిపోయారని వారు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల సీతారామ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డితో సహా జిల్లాకు చెందిన మంత్రులు... చేసిన విమర్శలకు హైదరాబాద్‌లో ఉన్న ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు కౌంటర్ ఇవ్వాల్సిన పరిస్థితి దాపురించిందంటే... ఆ పార్టీ పరిస్థితి జిల్లాలో ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం మినహా మిగిలిన 9 అసెంబ్లీ సెగ్మెంట్లలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. చివరకు భద్రాచలం తెల్లం వెంకట్రావ్ సైతం కారు దిగి హస్తం గూటికి చేరాడు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ జిల్లాలో ఘోరంగా వైఫల్యం చెందింది.

### స్థానిక సంస్థల ఎన్నికలకు సారథులు ఎవ్వరు...?

జిల్లాలో ముందు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కారు స్టీరింగ్ తిప్పడానికి సారథులేవరని ఆయన అనుచరులు ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్తారనే విషయం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేలతో పాటు ఎంపీ, ముగ్గురు మంత్రులు జిల్లాలో పార్టీని నడిపిస్తున్నారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు జోష్‌లో ఉన్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కార్యకర్తలకు అండగా ఉంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుని పార్టీని బలోపేతం చేసే బాధ్యతను తన భుజా స్కంధాలపై వేసుకోవాలని ఆ పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు.

# రూ.2లక్షల పైచిలుకు రైతులకు రుణమాఫీ

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్రంలో 2లక్షల పైచిలుకు రుణాలు కలిగి ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తామని దీనికి సంబంధించిన ప్రక్రియ వచ్చే క్యాబినెట్‌లో ప్రతిపాదించి అమలు పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మూడు దశల్లో రేవంత్ రెడ్డి సర్కార్ రుణమాఫీ చేయడం జరిగిందని 41లక్షల అకౌంట్లకు 5,782 బ్రాంచీల ద్వారా రూ.31వేల కోట్లు జమచేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన రైతులు అర్హులై ఉండి రుణమాఫీ కానీ ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని రైతులేవరు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటి వరకు కొందరి రైతులకు రుణమాఫీ కాకపోవడానికి ఆధార్ నెంబర్ తప్పుగా ఎంటర్ చేయడం, అకౌంట్ నెంబర్‌కు లింకు లేకపోవడం పేరులో తప్పులు ఉండటం, తెల్లరేషన్‌కార్డు ఒకే కుటుంబంలో ఉండటం వంటి కారణాలతో అకౌంట్ ఎర్రర్‌గాని లేదా నో డేటా అని గాని చూపిస్తున్నాయని అటువంటి రైతులందరూ తక్షణమే సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను, బ్యాంకులను సంప్రదించి సరిచేసుకోవాలని వారందరికి రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. పిసిసి అధ్యక్షునిగా ఆనాడు ఉన్న రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీ సభలో ప్రజలకిచ్చిన రుణమాఫీ రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు మొదటి పంట కాలంలోనే 2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం గొప్ప పరిణామం అని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులను మోసం చేయడమే కాక రాజకీయ లబ్ది కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు. నేడు అధికారం కోల్పోయిన వారు ఏదైనా మాట్లాడతారని కానీ అధికారంలో ఉన్న వారు ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనని అన్నారు. రుణమాఫీ కానీ రైతులు సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి రుణమాఫీ కోసం సంప్రదిస్తే అటువంటి వారందరికీ కూడా రుణవిముక్తి చేయడం జరుగుతుందని ఇందులో అందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పుడు మాటలు వినాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు.

# ఇన్ఫార్మర్ నెపంతో మహిళను హత్య చేసిన మావోయిస్టులు

**-చెన్నాపురం అటవీ ప్రాంతంలో ఘటన**

**-ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట లేఖ విడుదల**

చర్ల ప్రభాతవార్త:

ఇన్ఫార్మర్ నెపంతో ఓ మహిళను మావోయిస్టులు హత్య చేసారు. మావోయిస్టులు ఉద్యమంలో ఉంటు పోలీసులకు ఇన్ఫార్మర్‌గా మారి దళాల సమాచారం పోలీసులకు ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం ఇస్తున్నారనే నెపంతో నిల్సే(బండి రాధ) మావోయిస్టులు తెలంగాణ ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు చెన్నాపురం గ్రామ సమీపంలో హత్యచేసారు. ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ స్పెషల్ ఒనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట ఘటనా ప్రాంతంలో లేఖ సైతం వదిలారు. హైదరాబాద్ బాలాజీ నగర్(న్యూ ఇందిరా నగర్)కు చెందిన బంటి బాలయ్య



బాలమ్మల కుమార్తె నిల్సే(రాధ) ఇంటర్ చదివి డిఎంఎల్‌టి పూర్తి చేసి 2018 మావోయిస్టు ఉద్యమంలో జాయిన్ అయ్యిందని అన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా ఏవోబీలో పనిచేస్తూ దళ సభ్యురాలుగా జోన్ మిలటరీ ఇన్ స్ట్రక్టర్‌గా నాయకత్వ రక్షణ దళ కమాండర్‌గా పనిచేసిందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేయకుండా వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో క్రమశిక్షణా రహితంగా వ్యవహరిస్తూ వచ్చిందని ఆరోపించారు. పార్టీని క్రమ క్రమంగా పక్కదారి పట్టించడం వంటివి పూనుకుందని అన్నారు. నిల్సే ను పోలీసులు కోవర్టుగా మార్చుకునేందుకు ఆమెపై మొదట ఒత్తిడి తెచ్చారని వినకపోవడంతో కుటుంబ సభ్యులను పోలీసులు లొంగదీసుకొని ఆమెపై ఒత్తిడి తెచ్చారని, ఈ క్రమంలో ఆమె కోవర్టుగా మారిందని అన్నారు. పార్టీలోని కొందరిని తమ వైపుకు తిప్పుకొని కోవర్టులు ఓ టీమ్‌ను తయారు చేసి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను పూనుకుందని అన్నారు. పార్టీ ముందుగానే విషయాన్ని పసిగట్టి వారి కుట్రను బగ్నం చేయ్యడం జరిగిందని, పోలీసు ఇంటెలిజెన్స్ వర్గాలు తమ చెయ్యికి మట్టి అంటకుండా ఇటువంటి వారిని తమ చెవుచేతల్లో పెట్టుకొని పార్టీ నిర్మూలను పూనుకుంటుందని ఈ క్రమంలో వారి ఎత్తుగడను తిప్పికొట్టడం జరిగిందని అన్నారు. ఉద్యమానికి ద్రోహం చేసే వారిపై పార్టీ ఎప్పటికప్పుడు నిఘా పెట్టి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మావోయిస్టు ఆంధ్రా, ఒరిస్సా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ పేరిట వెలసిన లేఖలో పేర్కొని ఉంది.



# వనసంపదను భవిష్యత్ తరాలకు అందజేయాలి

**- యజ్ఞంలా వనమహోత్సవం**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :**

వనసంపదను భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందజేయాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారంమణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీ నందు నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ పిలుపులో భాగంగా ఏరియాలో పెద్దసంఖ్యలో మొక్కలు నాటుతున్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఏకకాలంలో లక్షమొక్కలు నిర్వహించడం జరిగిందన్నారు. మణుగూరు ఏరియాలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా 10వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమాన్ని ఏరియాలో యజ్ఞంలా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, మణుగూరు, పీకేఓసీల పీవోలు శ్రీనివాసాచారి, లక్ష్మీపతిగౌడ్, డీజీఎంలు కె.వెంకట్రావు, ఎస్.రమేష్, అనురాధ, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వర్‌రావు, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్‌రావు, డీవైపీఎం అవినాష్, ఫారెస్ట్ మేనేజర్ డేవిడ్ అభిలాష్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, ఐటీ మేనేజర్ సురేష్, ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏజన్సీ కళా తపస్వీ సివికే

**-హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు**

చర్ల ప్రభాతవార్త:



ఏజన్సీ ప్రాంతమైన మారుమూల గ్రామం అయిన చర్లలో పుట్టిన సివికే రావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని అటు కళారంగం ఇటు రాజకీయంగా ఉంటు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేసారని, ఆయన సేవలు మరువలేనివి అని తెలంగాణ ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్(హైకోర్టు) పల్లె నాగేశ్వరరావు అన్నారు. బుధవారం చర్లలోని శైలజా విహార్‌లో ప్రముఖ రంగస్థల కళాకారులు రాజకీయ వేత్త పెద్దలు సివికే రావు ద్వితీయ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు చింతలచెర్వు వెంకట్రాది వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న సివికే రావు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేసారని అన్నారు. విద్యాభివృద్ధికి కళారంగానికి రైతుల కోసం ఎనలేని సేవ చేసారని అన్నారు. తండ్రి అడుగుజాడల్లో తనయులు సిహెచ్.సతీష్, సివి రమణలు నడుస్తూ ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం అభినందనీయం అన్నారు. అడ్వకేట్ సతీష్ తనకు మంచి మిత్రుడని ఆయనతో తన కున్న సాన్నిహిత్యంతోనే ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు. ఇక్కడకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఏజన్సీ ప్రాంత ప్రజల సమస్యలు ఏమన్నా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మొదట సివికే ఘాట్ సందర్శించి ఆయనకు ఘన నివాళి అర్పించారు. అనంతరం సివికే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ డాక్టర్ వెంకట్రావు, చింతూరి వెంకట్రావు, గ్రామ పెద్దలు నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీ, మాతా భద్రం, కిషోర్, పందు, బత్తుల శ్రీను, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మూగ జీవాల ప్రాణాలు తీస్తున్న ప్లాస్టిక్ భూతం






పెనుబల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త

మానవ తప్పిదాల వలన నోరులేని జీవులు మృత్యువాత పడుతున్నాయి. పచ్చని పచ్చిక బయళ్ళు తినాల్సిన ఆవులు చెత్త కుప్పల్లో ప్లాస్టిక్ వస్తువులు తిని మృత్యువాతకు గురవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.... పెనుబల్లి మండలం లంకాసాగర్ క్రాస్ రోడ్డు సమీపంలోగల శ్రీ వెంకటేశ్వర ప్లాస్టిక్ ఇండస్ట్రీ పేరుతో వాటర్ ట్యూబులు తయారుచేస్తారు. ట్యూబుల తయారీకి పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ వాడాల్సి ఉంది. భారీ ఎత్తున ప్లాస్టిక్‌ను సేకరించి ఫ్యాక్టరీ ఆరుబయట నిల్వ ఉంచుతారు. దీంతో మేతకు వచ్చిన ఆవులు ప్లాస్టిక్ వస్తువులను తిని అనారోగ్యంకు గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టు ప్రహరి నిర్మించుకుని, అందులో ప్లాస్టిక్ వ్యర్థాలను భద్రపరచుకోవాల్సి ఉన్నప్పటికీ ప్లాస్టిక్ ఇండస్ట్రీ యజమాని మాత్రం పొలాల మార్గంలో ప్లాస్టిక్ వస్తువులు ఉంచడంతో ఆవులు తిని, మృత్యువాత పడిన సందర్భాలు ఉన్నాయని, ప్లాస్టిక్ ఇండస్ట్రీ యజమానిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అయితే ఈ ఇండస్ట్రీని మారుమూల నడుపుతుండటంతో అసలు ఈ కంపెనీకి పర్మిషన్లు ఉన్నాయా లేవా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# 30 బస్తాల పీడీఎస్ బియ్యం స్వాధీనం

### -ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

పేదలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం, దళారులు అధిక ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్న వైనం కొనసాగుతుంది. దుమ్ముగూడెం పోలీసులు బుధవారం 30 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో మాలోజు శివకుమార్, అనే వ్యక్తి ఇంటి సమీపంలో అక్రమంగా రేషన్‌బియ్యాన్ని ఉంచారనే సమాచారంతో దుమ్ముగూడెం ఎస్సై గణేష్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఆ తనిఖీల్లో 30 బస్తాల బియ్యం స్వాధీన పరుచుకుని పంచనామా నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మాలోత్ శివకుమార్ కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన అనంతుల రమేష్ ఇద్దరు చర్ల దుమ్ముగూడెం మండలాల్లో అమాయకపు పేద ప్రజలకు మాయమాటలు చెప్పి తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేసే పీడీఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఛత్తీస్‌ఘడ్ సంతల్లో ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారని, వారిద్దరూ పోలీసులకు తెలపడంతో వారి వద్ద నుంచి 15 క్వింటాల బియ్యాన్ని స్వాధీన పరుచుకుని ఇద్దరు వ్యక్తులను పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై వెంకటప్పయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పాల్వంచ క్రైం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



పాల్వంచ మార్కెట్ ఏరియాలోని ఓ ఇంట్లో నివాసం ఉంటున్న వెంకన్న అనే వ్యక్తి మేస్త్రీం పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయితే బుధవారం ఆయన ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాల నేపద్యంలో ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. వెంకన్న ఆత్మహత్యకు పలు అనుమానాలు ేం ెకె త్ ్త త్ ం న్నా ం ఋ . బావబామ్మర్తుల వేదింపుల కారణంగానే ఉరి వేసుకున్నట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కానున్నాయి.

## నేడు రైతు రుణ మాఫీపై ధర్నాకు అందరూ రండి: కిలారు



పాల్వంచ, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

రైతురుణమాఫీపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో గురువారం చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు కిలారు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పాల్వంచలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ ఆగస్టు 15 నాటికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికి రాష్ట్రంలో ఉన్న రైతులందరిలో కనీసం 30 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేకపోయిందని, రెండు లక్షల లోపు రుణమాఫీ చేయకుండా చాలామందికి మొండిచేయి చూపించిందని అన్నారు. తక్షణమే రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెంలో మాజీ మంనరతి వనమా సారధ్యంలో ధర్నా జరగనుందని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వనమా రాఘవేందర్‌రావు, మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, మల్లెల రవిచంద్ర, కనగాల బాలకృష్ణ, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నవత వెంకటేశ్వరరావు వర్ధంతిలో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

ప్రముఖ వ్యాపారస్తులు, దివంగత నాదెండ్ల (నవత) వెంకటేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ఆయనకు నివాలులర్పించారు. ఆయన అల్లుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి. సుధాకర్‌కు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట యర్రంశెట్టి ముత్తయ్య, చింతా నాగరాజు ఉన్నారు.

## అమ్మపేరు మీద ఒక మొక్క నాటుదాం: ఎంపీడీవో



పినపాక, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరూ ఒక చెట్టును నాటాలని ఎంపీడీవో రామకృష్ణ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అమ్మ పేరు మీద చెట్టు నాటడం అనే కార్యక్రమం చేపడుతున్నట్లుగా ఆయన తెలియజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఈజీఎస్, సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమ్మ కుటుంబమంతటినీ బాధ్యతగా ఒక గొడుగు కింద సంరక్షించినట్లు పర్యావరణంలోని సమస్త జీవరాశులన్నింటి మనుగడకు మొక్కలు, చెట్లు కీలకం అన్నారు. వానాకాలంలో జరిగే వనమహోత్సవంలో అందరూ పాల్గొని మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వీరభద్రస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




## బిల్డింగ్ వర్క్ వ్యాపారి 47లక్షలకు దివాళా పిటిషన్ దాఖలు

ఖమ్మం లీగల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:

నగరంలో కమాన్‌బజారుకు చెందిన కండెవల్లి ప్రసాద్ మొత్తం 4గురిని ప్రతివాదులుగా చూపిస్తూ మొత్తం రూ.47లక్షలకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. దివాళా దారుడు బిల్లింగ్ వర్క్స్ వ్యాపార అభివృద్ధి నిమిత్తం బంధువులు స్నేహితుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని ఈ వ్యాపారంలో పెట్టుబడి పెట్టడంతో నష్టం రావడంతో రుణదాతల నుండి ఒత్తిడి అధికమవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో మొత్తం 4గురిని ప్రతివాదులుగా చూపిస్తూ, తన న్యాయవాది ద్వారా ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశాడు.

## చెల్లని చెక్కు కేసులో ఆరు నెలలు జైలు శిక్ష

ఖమ్మం లీగల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:

ఖమ్మం రూరల్ మండలం సప్తగిరినగర్‌కు చెందిన చెల్లని చెక్కు కేసులో నిందితురాలైన తెనాలి అంజనేయ ప్రసాద్‌కు ఖమ్మంప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాదికారి కాసరగడ్డ దీప ఆరు నెలల జైలు శిక్షతో పాటు నిందితుడు ఫిర్యాదుదారుడుకి 20లక్షల రూపాయలు నష్ట పరిహారం కింద చెల్లించవలెనని మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం నగరం ముస్తాఫానగర్ ప్రాంతానికి చెందిన ఫిర్యాది పసుపులేటి శ్రీనివాసరావు వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం 10.04.2016నాడు పది లక్షల రూపాయలను తీసుకొని అదే రోజు ప్రాంసరి నోటు రాయించి ఇచ్చినాడు. తరువాత ఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 22.01.2018 నాడు ఫిర్యాదుకి నిందితుడు పదమూడు లక్షల రూపాయలకు చెక్కు జారిచేసినాడు. అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంకు ఖాతాలో జమ చేయగా, నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేకపోవడంతో చెక్కు నిరాధారణకు గురి అయ్యింది. ఫిర్యాతి తన న్యాయవాది అయిన బిళ్ల శ్రీనివాసరావు ద్వారా లీగల్ నోటిస్ జారి చేసి కోర్టులో ప్రవేటు కేసు దాఖలు చేయగా కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువుకావడంతో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## ఇన్ఫార్మర్ నెపంతో దళిత మహిళను హతమార్చడం హేయమైన చర్య

### - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



ఇన్ఫార్మర్ నెపంతో ఒక దళిత మహిళను హతమార్చడం హేయమైన చర్య అని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రరభావిత ప్రాంతమైన చెన్నాపురం గ్రామ శివారులో స్థానికుల సమాచారం మేరకు ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించడం జరిగిందని, ఆమె బంటి రాధా అలియాస్ నీల్సు అనే 25 ఏళ్ల మహిళను మావోయిస్టులు అతి కిరాతకంగా చంపి అక్కడ పడేశారని తెలిపారు. మృతురాలి గురించి వివరాలు సేకరించగా... హైదరాబాద్‌కు చెందిన ఆమె ఇంటర్మీడియట్ చదివి 2018లో మావోయిస్టు పార్టీలో చేరింది. ఈమె ఏవోబీలో నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీలో ఏరియా కమిటీ మెంబర్‌గా పనిచేస్తుంది. మావోయిస్టు పార్టీ నాయకుల వేదింపులు తట్టుకోలేక పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలనుకున్న బంటి రాధను పోలీసులకు సమాచారం ఇస్తుందనే నెపంతో అతి కిరాతకంగా చంపడం హేయమైన చర్య అన్నారు. ఈ విషయమై చర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## కుట్టుమిషన్లు వెంటనే అందించాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



కుట్టుమిషన్ల కోసం గత ప్రభుత్వం పేర్లు ఎంపిక చేసిందని, ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోయిన వాటిని వెంటనే అందించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ కోరారు. జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో ఎంపిక చేయబడిన లబ్దిదారులకు కుట్టుమిషన్లు వెంటనే అందించాలని, వీటి కోసం మహిళలు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు ఏకమై దీనిపై పోరాటం చేయాలని కోరారు.




# రామయ్య భూముల రక్షణకు ఉద్యమిస్తాం -వీహెచ్‌పీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*
భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారికి చెందిన భూముల రక్షణ కొరకు ఉద్యమిస్తామని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ వోరుగంటి సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం భద్రాచలం దేవస్థానంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం దేవస్థానానికి స్వామి వారి భక్తుడు అయిన పురుషోత్తమదాసు 890 ఎకరాలను స్వామి వారికి ఇవ్వడం జరిగిందని, 2014వ సంవత్సరంలో రాష్ట్ర విభజనలో పురుషోత్తపట్నం ఆంధ్రలో కలవడం జరిగిందని అన్నారు. దీనిని అదునుగా చేసుకుని కొందరు ఆక్రమణదారులు, అన్యమతస్తులు యద్దేచ్ఛగా స్వామి వారి భూములు ఆక్రమించుకుంటున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో గతంలో విశ్వహిందూ పరిషత్ ఎటపాక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్‌కు వినతిపత్రం అందించడం జరిగిందని, దేవస్థానం వారు



నిర్మించే గోశాలను అడ్డుకున్నప్పుడు కూడా అప్పటి మా సంఘం ఆక్రమణదారులను హెచ్చరించడం జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పురుషోత్తపట్నం వెళ్లి అక్రమ కట్టడాలను ధైర్యంగా అడ్డుకోవడాన్ని అభినందిస్తున్నా మన్నారు. రాముల వారి భూములలో ఎలాంటి అక్రమ కట్టడాలున్న వాటిని తొలగించి దేవస్థానానికి అప్పజెప్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వామి వారి భూములను అన్యమతస్తులైన ఎవ్వరూ ఆక్రమించుకోవాలని చూసినా విశ్వహిందూ పరిషత్ సహించదని, దీని కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధపడుతుందని హెచ్చరించారు. రామయ్య భూముల్లో ఇతర మతస్తులు వారి కట్టడాలు నిర్మించడం చాలా దుర్మార్గమన్నారు. ఈ మధ్యకాలంలో ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశంలో కూడా భద్రాచలం రామయ్య భూముల విషయం చర్చకు వచ్చినట్లు సమాచారం వచ్చిందని, ఇప్పటికైనా ఇరు రాష్ట్రాల సీఎంలు భూములను దేవస్థానానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేదంటే రామయ్య భూముల పరిరక్షణకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ఉద్యమం చేయాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా సహాయ కార్యదర్శి చిట్టెంశెట్టి లక్ష్మయ్య, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటేశ్వర్, సహ సంయోజక్ కూసన సాగర్, భద్రాచలం ప్రఖండ కార్యదర్శి కొమర్రాజు నాగేశ్వరరావు, సహ సంయోజక్ లక్ష్మీనారాయణ, విద్యార్థి ప్రముఖ్ ఆశ్రిత తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబార్షన్‌కు ఒడిగట్టిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



పోలీసులకు ఫిర్యాదు చేయకుండా గర్భిణీ మహిళలకు అబార్షన్ చేసిన ఆసుపత్రిపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా మానవహక్కుల సంఘం తరుపున ఐటిడిఏ ఆవరణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గోండ్వానా సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. బాధిత మహిళను ప్రేమించి, శారీరక సంబంధం పెట్టుకుని గర్భందాల్చిన 6 నెలల గర్భిణీ మహిళలకు బలవంతంగా టాబ్లెట్‌లు మింగించి అనంతరం వారి కుటుంబసభ్యులతో బ్రూణహత్యకు పాల్పడిన ఆసుపత్రిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఈ ఆసుపత్రిపై యాజమాన్యంపై పలు ఎఫ్‌ఐఆర్‌లు ఉన్న అనధికారికంగా ఆపరేషన్ కార్యకలాపాలకు అడ్డాగా ఈ ఆసుపత్రి మారినట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయని, కావున వైద్య ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసు అధికారులు బాధితులను న్యాయం జరిగేలా కృషి, బ్రూణహత్యకు పాల్పడిన ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో మానవ హక్కుల సంఘం జిల్లా సీనియర్ సెక్రటరి దుర్గం నరేందర్, సెక్రటరి కృష్ణశ్రీనివాస్, వాల్మీకి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల పనివేళలు సవరించాలి

**-టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ.రాజు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
భద్రాచలం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా స్థానిక మైనార్టీ గురుకులం పాఠశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్గా ఎస్.మాధురి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ.రాజు మాట్లాడుతూ .. గురుకులాల్లో అమలవుతున్న పనివేళలు శాస్త్రీయంగా లేవని, విద్యార్థులను మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురి చేసే విధంగా ఉన్నాయని తెలిపారు. గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం చెల్లించాలని, గురుకులాలకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, ప్రతి పాఠశాలకు కేర్ టేకర్‌ను నియమించాలని, గురుకుల ఉపాధ్యాయులందరికి 010 పద్దుద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌టియుటిఎఫ్ మైనార్టీ విభాగం జిల్లా బాధ్యులు దామోదర్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు ఈ.జీవన్, జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు ఎం.రమేష్, సహాధ్యక్షుడు ఎస్.ఆశాలత, యూటీఎఫ్ సీనియర్ నాయకులు రాజాశ్రీనివాస్, గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పొదెం వీరయ్యకు ఆదివాసీ సంఘాల పక్షాన పౌరసన్మానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యలను ఆదివాసీ సంఘాల పక్షాన పౌరసన్మానం నిర్వహిస్తున్నట్లు భద్రాచలం మాజీ జడ్పీటీసీ గుండు శరత్, మాజీ ఎంపీపీ గొంది బాలయ్య తెలిపారు. బుధవారం భద్రాచలంలో జరిగిన ఆదివాసీల సమావేశంలో వారు మాట్లాడుతూ .. ఆదివాసీల సంక్షేమం, మౌళిక సౌకర్యాల కల్పన, భద్రాచలం అభివృద్ధి, గిరిజన చట్టాల రక్షణ కొరకు భట్టి విక్రమార్క, పొదెం వీరయ్యలు కృషి చేశారన్నారు. భవిష్యత్తులో మరింత సహకారం వారి నుంచి ఆదివాసీ సమాజానికి అభివృద్ధి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఆదివాసీల తరుపున సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంఘ నాయకులు కొర్సా చిట్టిబాబు, కణితి రాధ, కోర్సాజ్యోతి, కోడి శివ తదితరులు పాల్గొన్నారు.

## సీపీయం పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసిన వ్యక్తి తిరుపతయ్య

**-రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



సీపీయం పట్ల అంకితభా వంతో, క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పనిచేసిన సిఐటీయూ మండల కన్వీనర్ అమరజీవి బర్ల తిరుపతయ్య చేసిన సేవలు మరువలేనివని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్‌లోని గౌతమిపురం కాలనీలో తిరుపతయ్య స్వగృహంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సభ సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జె.రమేష్, సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బి.నర్సారెడ్డిలు మాట్లాడుతూ .. సీపీయంలో చురుకైన వ్యక్తిగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్న సిఐటీయూ మండల కన్వీనర్‌గా తన బాధ్యతలను నిర్వహిస్తున్న బర్ల తిరుపతయ్య మృతిచెందడం బాధాకరమని అన్నారు. ముందుగా తిరుపతయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఆర్.వెంకటేశ్వరరావు, ఆర్.నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కే.వీరభద్రం, సీపీయం మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజన, గుంటుక కృష్ణ, కందుకూరి నాగేశ్వరరావు, శ్యామల అజయ్‌కుమార్, ఎటపాక,గుండాల గ్రామ సీపీయం నాయకులు గంపల అరుణ్, జన విజ్ఞాన వేదిక అల్లాడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పీఏసీఎస్ కార్యాలయం వద్ద పాలాభిషేకం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు రైతులు దుమ్ముగూడెం సొసైటీ కార్యాలయం వద్ద సోనియా, రాహుల్‌గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రుల ఫోటోలకు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ .. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రుణమాఫీ పేరుతో ఆ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసి ఆదుకుందని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, సోడి చంటి, కొమ్ము రంజిత్, శిరపు అప్పలరెడ్డి, గద్దం బాలాజీ, కెల్లా శేఖర్, దొంగి సందీప్, లంకా రాంప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## షరతులు లేని రుణమాఫీని అమలు చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి షరతులు విధించడం అన్యాయమని షరతులు లేని రుణమాఫీను అమలు చేయాలని సీపీయం అనుబంధ తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొడాలి లోకేష్‌బాబు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమందిరైతులకు పట్టా పాస్‌పుస్తకాలు అందలేదని, అసైన్‌మెంట్ ల్యాండ్‌లో పోజిషియన్‌లో ఉన్నందున అడంగల్, పహానీ మీద రుణాలు తీసుకునే వారిని వారికి కూడా రుణమాఫీ వర్తింపజేయాలని, కొత్తగా రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, బొల్లి సాయిబాబు, సమ్మయ్య, కామయ్య, కృష్ణ, శ్రీనివాసరెడ్డి, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయురాలికి ఘనంగా బదిలీ వీడ్కోలు

## - రేగళ్లపాడు ఎంపీపీఎస్‌లో

### వీడ్కోలు పలికిన ఉపాధ్యాయులు

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*

బదిలీపై వెళ్తున్న ఆదర్శ ఉపాధ్యాయురాలికి ఘనంగా బదిలీ వడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని మండలంలోని రేగళ్లపాడు ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం నిర్వహించారు. 2012 నుంచి 2024 జూన్ వరకు పనిచేసి ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా రేగళ్లపాడు ప్రాథమిక పాఠశాల నుంచి ఎంపీపీఎస్ కొత్తూరు పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయురాలు లింగాల పద్మావతిని పాఠశాల హెచ్ఎం, ఇతర ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, యూత్, మహిళలు అందరూ కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం భూక్యా బలాజీ మాట్లాడుతూ.... పద్మావతి మేడం మాకు 2010 నుంచి తెలుసునని, వీరు స్కూల్ పట్ల, పిల్లల చదువ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసే వారు అని కొనియాడారు. పద్మావతి మొదటి అపాయింట్‌మెంట్ 2002లో



గుండాల మండలం వేపలగడ్డలో 8 సంవత్సరాలు పనిచేశారని, అక్కడ కూడా అప్పట్లో ఎంతో అటవీ ప్రాంతం, రోడ్లు సరిగ్గా లేని సమయంలోనే అదే గ్రామంలో ఉండి అక్కడి ఆదివాసీ పిల్లలకు ఎన్నో విద్యాబుద్దులు నేర్పి గ్రామస్తుల మన్ననలు పొందారు. అదే విధంగా 2009 ఆగస్టులో ఇప్పటి లక్ష్మీదేవిపల్లి మండలం మర్రిగూడెం ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చి ఆ గ్రామ పాఠశాల పూర్తిగా ఆదివాసీ గూడెం అయినా ఆ గ్రామానికి అడవిలో కాలినడకన 3 కిలోమీటర్లు నడిచి వెళ్లి పిల్లలకు చదువు నేర్పారు. అక్కడ కూడా మూతపడనడ పాఠశాలను మేడం మళ్లీ ఆ బడిని రెగ్యులర్‌గా స్కూల్ నడిచేలా చేశారు. ఆ తర్వాత 2012లో



బదిలీలో భాగంగా రేగళ్లపాడు స్కూల్‌కి వచ్చారు. ఇక్కడికి వచ్చాక పూర్తిగా బంజారా పిల్లలను చాలా చక్కగా విద్యాబుద్దులు నేర్పారు అని అన్నారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కుమార్ మాట్లాడుతూ.. మేడం మా పాఠశాలకు వచ్చినప్పటి నుంచి ముఖ్యంగా గణితం, ఇంగ్లీష్ బాగా నేర్పారు. ప్రతీ ఏటా మా పిల్లలు కూడా 5వ తరగతి అయిపోయాక గురుకులంలోకి సీటు రావడానికి ఆమె ఎంతో కృషి చేశారని కొనియాడారు. గ్రామ పెద్ద భావ్‌సింగ్, ఉపాధ్యాయులు మోహన్, రాములు, జగదీష్‌బాబు, రాణి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, సునీత, ఆయాలు కిమిణి, బుజ్జి పాల్గొన్నారు.

# చంద్రుగొండలో భారత్‌బంద్ విజయవంతం

*చంద్రుగొండ, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*

సుప్రీంకోర్టు బీజేపీ పార్టీకి జేబు సంస్థనా.? అని మాలమహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో భారత్‌బంద్ విజయవంతం అయింది. విద్యా సంస్థలు, వ్యాపార, చిరు వ్యాపారులు బంద్‌కు సహకరించారు. ప్రధాన సెంటర్‌లో ఇల్లంగి బాలకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ... ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎస్సీల్లో ఉన్న మెజార్టీ మాదిగ, మాల కులాల వర్గీకరణ వ్యతిరేకమైందని, ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ



ఎస్సీ,ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని, బీజేపీ పార్టీ కులాల మధ్య జగడం పెట్టి చలి కాల్చుకుంటోందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ప్రరధాన న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత వారికి గవర్నర్ ఇతర పదవులను కట్టబెట్టడం కోసం ఆశ చూపి ఈ వర్గీకరణకు పూనుకున్నారని, వర్గీకరణ స్పష్టమైన జనాభా గణన, ఆర్థిక స్థితిగతులు, సామాజిక అంతరాలు ఇవన్నీ లెక్క కట్టడం వర్గీకరణ చేసుకోవవచ్చని సుప్రీంకోర్టు ఎలా తీర్పు ఇస్తుందని అన్నారు. వెంటనే పునరాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్ల ముతనతయ్య, బడుగు చిన్న, ఎల్లయ్య, తలారి రాంబాబు, అల్లి ప్రసాద్, బడుగు చిన్ని తీట్ల మోహన్‌రావు, తలారి నాగరాజు, దాసరి కృష్ణయ్య, తంబళ్ల మంగయ్య, తలారి వెంకటి, వెంకటేశ్వర్లు, పణితి జాన్, తిట్ల అశోక్, తలారి పవన్, ప్రేం, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సుజాతనగర్‌లో రాఘవ విస్తృత పర్యటన

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

సుజాతనగర్ మండలంలో మాజీ మంత్రి వనమా తనయుడు వనమా రాఘవేందర్‌రావు బుధవారం విస్తృతంగా పర్యటించారు. సుజాతనగర్‌లో పలు అనారోగ్యాల కారణాలకు గురైన వ్యక్తులను పరామర్శించారు. డైనమిక్ లీడర్ వనమా రాఘవేందర్‌రావు సుజాతనగర్‌లో పెద్దమల్ల నరేందర్ రైతు సమన్వయ కర్త తల్లి ఇటీవల కాలంలో కాలుకు ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి పొందుతున్న వారిని ఇంటికెల్లి యోగక్షేమం అడిగి తెలుసుకున్నారు. ఆరోగనయం పట్ల తగు శ్రద్ద వహించాలని సలహాలు, సూచనలు చేశారు.



సీతంపేట బంజర గ్రామానికి చెందిన ఆత్మకమిటీ డైరెక్టర్ గుగులోత్ నెహ్రుని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫి కాని మరికొందరు రైతులను ఓదార్చి త్వరలోనే మేము ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, పరిష్కారం చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల కాలంలో గుండెపోటుతో



మరణించిన రాఘవాపురం నివాసి గరికె సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించి నాగేంద్రమ్మ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బత్తుల వీరయ్య, వేల్పుల దామోదర్, అన్వర్‌పాషా, జకునకల సుందర్, శేషాద్రి వినోద్, తూర్పు ప్రసాద్, పెద్దమల్ల నరేంద్ర ప్రసాద్, వేములపల్లి సత్యనారాయణ, బానోత్ లక్ష్మణ్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక బంద్ ప్రశాంతం

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్‌బంద్ పిలుపునందుకొని కొత్తగూడెంలో విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య సంస్థలను మాలమహానాడు నాయకులు బంద్ చేయించారు. మాలమహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్ మధుసుధన్ రావు (చిన్ని), తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్‌ల నాయకత్వంలో మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రిజర్వేషన్స్ వర్గీకరణ వల్ల మాలలకు నష్టం జరుగుతుందని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మరొకసారి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి దుకాణాలను బంద్ చేయించి సహకరించాల్సిందిగా, బంద్‌ను పాటించాల్సిందిగా కోరుతూ బస్టాండ్, సూపర్‌బజార్ మీదుగా ఎంజీరోడ్ మొర్రేడు బ్రిడ్జి వరకు చేరుకొని బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి పాల్, కూరపాటి రవీందర్, మెరుగు అనసూర్య, నక్కా సృజన, తుంపురు శివ, నవతన్, గంధం మల్లికార్జున్, జిల్లా రాజేష్, గుడివాడ కనక దుర్గా ప్రసాద్, దార్ల లక్ష్మీ, కేడెం రాము, భూపతి అశోక్, రామవరం రాజేందర్, శనగ ప్రభాకర్, శనగ పుల్లయ్య, శనగ అనీల్, గడ్డం వెంకటేశ్వర్లు, పాలచెట్టి రోజా, లారెన్స్, సబ్బారపు కృష్ణ, కుంట రాంనగర్ వంశీ, మంచినీళ్ల శంకర్, దీపక్, దామర్ల మహేష్, మెరుగు చింటూ, విజయలక్ష్మీ, సూదం నాగరాజు, మురళి, తమ్మారావు, బి.శ్రీనివాస్, ప్రకాష్, వై.రాజు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సీనియర్ సిటిజన్లు తమ శేష జీవితాన్ని ఆహ్లాదంగా గడపాలి




*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*

సీనియర్ సిటిజననస్ తమ శేష జీవితాన్ని ఆహ్లాదకరంగా గడపాలని, అందుకు ఒంటరితనాన్ని జయించాలని, తద్వారా మానసికంగా, దృఢంగా ఉంటారని న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. బుధవారం ప్రపంచ సీనియర్ సిటిజననస్ డే సందర్భంగా రాంనగర్ కొత్తగూడెంలో ఉన్న పెన్షనర్ భవన్‌లో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వృద్దాప్యం శాపం కాదని, వృద్దులు తమ జ్ఞానం, అలనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలకపాత్ర పోషిసానతరని అన్నారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాద్యత వారి కుమారులపైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లైతే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్టు ప్రకారం ఆర్డీవో కోర్టులో ధరఖాస్తును ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు, ఆత్మీయత అని అన్నారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి ధరఖాస్తు చేసుకోవాలని, ఉచితంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, పాప్న, సురేష్, న్యాయవాది మెండు రాజమల్లు, జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతిలు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం



*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*

సింగరేణి ప్రధాన ఆస్పత్రి సమీపంలోని సీమ కార్నర్ కాంప్లెక్స్‌లో ఎక్కువ మొత్తంలో యువత పాల్గొని తల సేమియా సికిల్ సెల్ సొసైటీ అభ్యర్థన మేరకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జీఎం వెల్ఫేర్ శామ్యూల్ సుధాకర్ పాల్గొని మాట్లాడారు. చాలా మంది చిన్నపిల్లలు రక్తహీనత కారణంగా బాధపడుతున్నారని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆ పిల్లలకు రక్తాన్ని అందుబాటులో ఉంచి వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చని, సమాజంలో నలుగురికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత ముందుకు రావాలని అన్నారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానం చాలా విలువైందని అన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షుడు ఎండీ రజాక్, పీతాంబరం, ఆంజనేయులు, జేఐహెచ్ నుంచి బాసిత్, గౌస్, ఆసిఫ్, కరీం, గౌస్, షకీల్, అజీమ్, జల్లి కిరణ్, యాకూబ్, అనీఫ్, పాషా, రహీం , రాజేశ్వరరావు, శివ, సురేందర్, సోను పాల్గొన్నారు.

## సెంట్రల్ కిచెన్ విధానం రద్దు చేయాలి



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

సెంట్రలైజ్ కిచెన్ విధానం రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం



మద్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థి తరగతితో సంబంధం లేకుండా మెనూ ఛార్జీలు రూ.25 ఇవ్వాలని, 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను వివిధ కారణాలతో తొలగించకుండా ప్రత్యేక జీవో విడుదల చేయాలని, కోడిగుడ్లు, నిత్యావసరాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. కాంగ్రెస్ పెద్దలు చెప్పిన విధంగా రూ.10 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు మద్యాహ్న భోజన పథకం అప్పజెప్పే ఆలోచన విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేర్పుల మల్లికార్జున్, పుష్పలవతి, విజయలక్ష్మి, ప్రభావతి, మంగ, రమాదేవి, బుజ్జమ్మ, పద్మ, శ్రీదేవి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నేడు మండల స్థాయి, జోనల్ స్థాయి క్రీడలపై సమావేశం

చుంచుపల్లి, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న మండల స్థాయి, జోనల్ స్థాయి క్రీడల నిర్వహణపై గురువారం సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఈవో జుంకీలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్యాహ్నం 2 గంటలకు సింగరేణి స్కూల్‌లో ఈ సమావేశం ఉంటుందని, సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం మండలాలకు చెందిన ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, ప్రైవేట్, యూఆర్ఎస్, ఎయిడెడ్ పాఠశాలల వ్యాయామ దర్శకులు, ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.

## వానాకాలం రైతు బందు వెంటనే ఇవ్వాలి



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

వానాకాలం రైతుబందును వెంటనే ఇవ్వాలని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్యా రవి రాథోడ్ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో సేవాలాల్ సేన సమావేశంలో జిల్లా అద్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రవిరాథోడ్ మాట్లాడుతూ... రైతు భరోసా ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఘనంగా ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెలలు గడుస్తున్నా ఇప్పటికీ దానిపై స్పష్టమైన ప్రకటన చేయడం లేదని అన్నారు. రబీ సీజన్‌లో గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబందునే లేటుగా ఇచ్చి చేతులు దులిపేసుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. రేవంత్ సర్కార్ ఇప్పుడు వానాకాలం పంటలు ప్రారంభమై రోజులు గడిచిపోతున్న సర్కార్‌లో ఎలాంటి చలనం లేకుండా పోతుందని, ఒక పక్క రుణమాఫీపై రైతుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుందని, అర్హులైన చాలా మందికి రుణమాఫీ సక్రమంగా జరగడం లేదని, దీంతో రైతులు బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్నారని అన్నారు. మరోపక్క వానాకాలం పంటల సాగులో రైతులు మునిగిపోయారు. ఈ నేపద్యంలో వారికి అందాల్సిన పెట్టుబడి సాయం వారికి అందకుండ పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్ , లావుడ్యా వెంకటేష్ నాయక్, బదావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితరం కమ్యూనిస్టులకు సిద్ధి ఆదర్శం



పాల్వంచ టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

స్వార్థప్రయోజనాల కోసం జెండాలు,ఎజెండాలు మారుస్తూ రాజకీయాలను మలినం చేస్తున్న ప్రస్తుత తరుణంలో అందుకు భిన్నంగా నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి కడదాకా ఒకే జెండాతో మమేకమైన నికార్సైన కమ్యూనిస్టు, అలుపెరుగని పోరాట యోధుడు సిద్ధి వెంకటేశ్వర్లు అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. బుధవారం సీపీఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధి వెంకటేశ్వర్లు 2వ వర్ధంతి సందర్భంగాపాల్వంచలో సిద్ధి స్మారక విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముత్యాల విశ్వనాథం సీపీఐ పతాకాన్ని ఎగురవేశారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ప్రజా ఉద్యమాలను తారా స్థాయికి చేర్చి పార్టీ బలోపేతానికి బాటలు వేసిన బలమైన ప్రజానాయకుడు సిద్ధి అని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థి సంఘం మొదలు యువజన, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నేతగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనేక పదవులను చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన అరుదైన నాయకుడు అని కొనియాడారు. ప్రస్తుత నాయకులకు ఆయన ఒక ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, పద్మజ, గుండాల నాగరాజు, కొండలరావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మాడుపు ఉపేంద్రచారీలు పాల్గొన్నారు.

## ఏటీఏ పాల్వంచ మండల కమిటీ ఎన్నిక

పాల్వంచ టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:



ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా ఏటీఏ జిల్లా అధ్యక్షుడు బిజ్జా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయులు కొరత ఎక్కువగా ఉందని, ఆలస్యం చేయకుండా వెంటనే డీఎస్సీ నియామకాలు చేపట్టాలని, ఎంఈవో అధికారిక పోస్టులు, మిగిలిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ యాజమాన్యంలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడేషన్ ద్వారా పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పాల్వంచ మండల అధ్యక్షుడిగా సిద్దబోయిన వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శిగా పడిగ మురళిలను, ఇతర సభ్యులను నియమించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,కలం సత్యనారా యణ, పోలెబోయిన అచ్చయ్య, పూనం రామకృష్ణ, జవ్వాజి రాంప్రసాద్, పి.రమేష్, పెండెకట్ల ప్రసాద్, కారం గోపాల్, కొర్స చిట్టిబాబు పాల్గొన్నారు.

### చైతన్యవంతమైన పోరాటాలతోనే మెరుగైన ఫలితాలు



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు చైతన్యవంతమైన పోరాటాలు నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని, నాయకులకు, కార్యకర్తలకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. బాబూక్యాంప్ ఏరియాలోని సీపీఐ కార్యాలయం రజబ్ ఆలీ భవన్‌లో బుధవారం జరిగిన పట్టణ స్థాయి కౌన్సిల్ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు సేవ చేసేందుకు కష్టాల్లో ఉన్న పేదలకు, కార్మికులకు, కర్షకులకు అండగా నిలబడేందుకు కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, అలాంటి పార్టీలో కొనసాగుతూ ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ప్రతీ కార్యకర్త పౌర సమాజంలో మమేకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగా వెంకట్, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాతంగి లింగయ్య, రమణమూర్తి, ఫహీం, మునిగడప వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## మున్సిపాలిటీలో దోమల నివారణ చేపట్టాలి



పాల్వంచ టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

పాల్వంచ మున్సిపాలిటీలో దోమల నివారణ చేపట్టాలని, డ్రైన్లు శుభ్రం చేయాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ మాట్లాడుతూ... పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో పారిశుధ్యల లోపం వల్ల దోమలు విపరీతంగా పెరిగాయి. వాటి వల్ల పాల్వంచ పట్టణంలోని ప్రజలలో చాలా మందికి డెంగ్యూ జ్వరం, మలేరియా, టైఫాయిడ్ వైరల్ జ్వరాలు వస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా పాల్వంచలో డెంగ్యూ జ్వరంతో ఇపనపటికే కొందరు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, అదే విధంగా పాల్వంచ పట్టణంలోని ప్రజల్లో నూటికి అరవై శాతం టైఫాయిడ్ మలేరియా వైరల్ పీవర్ బాధజతులు ఉన్నారన్నారు. ఈ మధ్యకాలంలో వానలు పడ్డ తర్వాత పాల్వంచలో ప్రధాన జాతీయ రహదారి మార్కెట్ ఏరియా తప్ప ఎక్కడ పారిశుధ్య పనులు జరగలేదని, దోమల నివారణకు ఫాగింగ్ బ్లీచింగ్ దోమల మందు ఎక్కడ వేయలేదని, ఈ మధ్య కురిసిన వానలు తర్వాత పాల్వంచలోని అన్ని డ్రైన్లులో మట్టి పేరుకుపోయి డ్రైన్లకు ఇరువైపులా మొక్కలు మొలచాయని, వెంటనే శుభ్రం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, నందిగం వెంకటరమణ, హాతీరాం, దొడ్డ రాంబాబు, విజయ్ పాషా, నరేందర్, మౌనిక, పద్మ, కవిత, రజియాలు పాల్గొన్నారు.

## పాల్వంచలో మాలమహానాడు బంద్ ప్రశాంతం



పాల్వంచ టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:

వర్గీకరణకు వ్యతిరేకంగా పాల్వంచ పట్టణ బంద్‌కు మాల జేఏసీ నాయకులు దారా చిరంజీవి, కాల్వ రామారావుల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు దాసరి నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్‌రావులు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ఏడుగురు బెంచ్ సభ్యులు వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును మేము ఖండిస్తున్నామన్నారు. వరీనగకరణ చేసేటప్పుడు ముందు ఎస్సీల జనగణన చేసి మొత్తం 59 కులాల్లో ఏ కలం వారు ఎంత జనాభా ఉన్నారు వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో అన్ని చూసి వారి జనాభా ప్రకారం వర్గీకరించి వారి వాటా వారికి ఇవ్వాలన్నారు. ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు తీర్పులు ఏక పక్షంగా ప్రధానమంత్రి మోడీ ఏది చెప్పితే అది సుప్రీంకోర్టు తూచా తప్పకుండా పాటించి తీరునపలు వెలువరిస్తుందన్నారు. ఇది భారతదేశంలో నివసిస్తున్న అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి వ్యతిరేకంగా ఉంటుందని, బీజేపీ అంటేనే వ్యతిరేక పార్టీ అని, దళితున్ని ఎప్పటికీ అందలమెక్కించదు అని, ప్రజలు ఇది గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంపిరి వీర కుమార్, ఉండేటి శాంతి వర్ధన్, నామా నవీన్, పుష్పరాజ్, బండి శ్రీను, భాస్కర్, సుధాకర్, నిక్షిత్, బాలస్వామి, తుంపి అజయ్‌కుమార్, బండి కృష్ణ, బండి కిరణన, వంగిశ్ రాజేందర్, ఉండేటి ప్రవీణ్, కల్లోజి శేఖరన, రమేష్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 15రోజులుగా మధ్యాహ్నం భోజనం బంద్







*కారేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం విశ్వనాథపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజనం బంద్ చేసి సుమారు 15రోజుల నుంచి విద్యార్థులు పస్తులతో ఉంటున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాఠశాలలో మొత్తం 29మంది విద్యార్థులు ఉన్నారు. 9మంది ఉపాద్యాయ సిబ్బంది ప్రస్తుతం పాఠశాలలో పనిచేస్తున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం 9వ తరగతిలో 10మంది 10వ తరగతిలో 10మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. మిగతా క్లాసుల్లో కేవలం 9మంది మాత్రమే చదువుతున్నారు. విద్యార్థులకు భోజనం అందడం లేదని విషయం తెలుసుకున్న ప్రభాతవార్త పాఠశాలకు చేరుకొని విద్యార్థుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 1 నుండి మధ్యాహ్నం భోజనం వండే వర్కర్ బోజనం వండిప ఎట్టడానికి రావడం లేదని, దీంతో గత 15రోజుల నుండి పస్తులతో ఉండవల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి మధ్యాహ్నం భోజనం అసలే పెట్టడం లేదని అర్ధాకలతో ఉంటున్నామని, ఇంటి వద్ద నుండి బాక్సులు తెచ్చుకొని తింటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక 3రోజులు మాత్రం ఉపాధ్యాయులు వండి పెట్టారని విద్యార్థులు తెలిపారు. సమాచారం తెలిసిన మండల విద్యాశాఖ మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు మా సమస్యను పరిష్కరించి మాకు మధ్యాహ్న భోజనం అందించే విధంగా కృషి చేయాలని విద్యార్థులు వేడుకుంటున్నారు. ఇది ఇలాల ఉంటే పాఠశాల పరిసరాలను చూస్తే పారిశుద్ధ్య కొరవడిందనేది స్పష్టంగా అర్దమవుతుంది. పాఠశాల ఆవరణలోనే ఖాళీ మందు సీసాలు తాగేసిన సిగరేట్ పీకలు దర్శనమిస్తున్నాయి. ఇకపోతే శిధిలావస్తకు చేరకున్న భవనాల్లో మందుబాబులు ఆగడాలు మితిమీరుతున్నట్లు తెలుస్తుంది. అధికారులు జోక్యం చేసుకొని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కళాశాల అభివృద్ధిలో ప్రిన్సిపాల్ ప్రత్యేకత

*కారేపలి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా 8సంవత్సరాలు పనిచేసి బదిలీపై వెళ్ళిన మీటకోటి సింహాచలంకు కళాశాలలో బుధవారం వీడ్కోలు సన్మాన సభతో పాటు బదిలీపై వచ్చిన ప్రస్తుత ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయకుమారి , శ్రీనివాస్, సుదా, రాజ్యలక్ష్మి, శేషు, ప్రసాద్, సరస్వతిలకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ప్రిన్సిపాల్‌ను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ విజయకుమారి మాట్లాడుతూ.... ప్రస్తుతం ఈ కళాశాలలో పనిచేసి బదిలీపై వెళ్ళిన ఎం సింహాచలం కళశాల అభివృద్ధి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. కళాశాలకు నిధుల కొరత ఉన్న దాతల సహకారంతో కళాశాలకు రంగులు వేయడంతో పాటు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల సౌకర్యం కోసం ఫర్నిచర్‌తో పాటు ఇతర మౌలిక సధుపాయాల కోసం పాటుపడిన వ్యక్తి అని అన్నారు. ప్రత్యేకంగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుదలకు గ్రామాల వారీగా విస్తృతంగా తిరిగి నూతన ప్రవేశాలు తీసుకొచ్చారన్నారు. జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు వెళ్ళేందుకు వీలుగా పోటీ



పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇచ్చారన్నారు. ప్రతి సంవత్సరం 15మంది విద్యార్థులు నీట్ నర్సింగ్ కోర్సులకు వెలుతున్నారంటే ప్రిన్సిపాల్ ప్రతిభేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, శ్రీను, సుధ, రాజ్యలక్ష్మి, దుర్గాప్రసాద్, వనిత, పార్ధసారధి, రమ, నారాయణ, యాకయ్య, రాంబాబు, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణవేణి, కొండపల్లి శేషుప్రసాద్, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సహాకారంతో పీహెచ్‌సీలో పారిశుద్ధ్యం

*కారేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

గత కొన్ని రోజులుగా చెత్తాచెదారంతో పాటు పారిశుద్ధ్యం పేరుకుపోయి దోమల బెడదతో సతమతమవుతున్న మండల వైద్య సిబ్బంది రోగులకు ఎట్టకేలకు సింగరేణి గ్రామ పంచాయితీ సహాకారంతో బుధవారం పారిశుద్ధ్యం నిర్వహణతో పరిసరాలు పరిశుభ్రంగా తయారైయ్యాయి. గ్రామ పంచాయితీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్, గ్రామ పంచాయితీ సిబ్బంది సహాకారంతో ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. వాస్తవానికి ఆరోగ్య కేంద్రం పరిసరాల్లోకి వెళ్ళాలంటేనే ఇబ్బందికరంగా మారేది ఒకవైపు కోతుల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైద్య సిబ్బందికి రోగులకు





పరిసరాల అపరిశుభ్రత తీవ్ర ఆటంకంగా మారింది. దీంతో ప్రాజ అవసరాలను గుర్తించిన పంచాయితీ పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిసరాలను పరిశుభ్రం చేశారు. కారేపల్లి గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి కిషోర్ తెలిపారు. ప్రభుత్వం కార్యాలయాలు పాఠశాలలను దోమలు నిల్వ ఉండే0 ప్రాంతాలను గుర్తించి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ

*కారేపల్లి, ఆగస్టు 21,, ప్రభాతవార్త :*

ఓపెన్ స్కూల్ ప్రవేశాలు గురించి అధిక ప్రచారం కల్పించి, ప్రవేశాల సంఖ్యను పెంచాలని జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావు పేర్కొన్నారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం సింగరేణి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం శ్రీ శక్తి కేంద్రం, ప్రాథమకి ఆరోగ్య కేంద్రం, రైతు వేధికలను సందర్శించి ఓపెన్ స్కూల్ ప్రవేశాల గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఫోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయా శాకల అధికారులచే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కారేపల్లి ఏ వన్ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎస్ రామారావు, కారేపల్లి పాఠశాల ఉపాధ్యాయులు సాల్మన్‌రాజ్, మాజీ మండల ఎఆర్పీ ఎండి బాబు, విశ్రాంత ఉపాద్యాయులు డి రామారావు, నజీర్ అహ్మద్, మండల రిసోర్స్ సెంటర్ మోతిలాల్, సీసీఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎస్‌కె గౌసుద్దీన్

*కారేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

కారేపల్లిలో జరిగిన ఓణీల వేడుకలో జిల్లా మైనార్టీ నాయకులు గౌసుద్దీన్ పాల్గొని చిన్నారులను ఆశీర్ధఇంచారు. విశ్రాంత ఉపాధ్యాయులు చెవుల వెంకటేశ్వర్లు మనవరాళ్ళయిన రమణి, సాయికార్తీక పూజ్య రమణీల ఓణీల వేడుక బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్ చిన్నారులను దీవించి, ఆశీర్వదించారు. చదువుల్లో రాణించి తాతకు తగ్గ తనయులుగా పేరు ప్రతిష్టలు సంపాదివచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, ఎండి బాబు, ఎండి ఖలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## నేడు మధిరలో డిప్యూటి సీఎం పర్యటన

*మధిర, ఆగస్టు 21, ప్రభాతవార్త*

మధిర శాసనసభ్యులు డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం మధిరలో పర్యటించనున్నారు. పట్టణంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మధిర మున్సిపాలిటి సమస్యలు అభివృద్ధిపై రివ్యూ చేసిన క్రమంలో ప్రస్తుత పరిస్థితులు అభివృద్ధి అంశాలపై ఉదయం గం. 10.30లకు మున్సిపాలిటి రివ్యూ సమావేశాన్ని నిర్వహించ నున్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా రాస్తారోకో, ధర్నా



*మధిర, ఆగస్టు 21, ప్రభాతవార్త*

మధిరలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటి పిలుపు మేరకు బుధవారం మధిర మాల మహానాడు ఆధ్వర్యంలో మధిర వైఎస్ఆర్ విగ్రహం వద్ద రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మధిర ఆర్టిసి డిపో ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ ఎస్సై ఎన్. సంధ్య ఆధ్వర్యంలో పోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు.

## షరతులు లేకుండా రైతులందరికీ ఋణమాఫీ చేయాలి



*మధిర, ఆగస్టు 21, ప్రభాతవార్త*

షరతులు లేకుండా రైతులందరికీ ఋణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మధిర బోడేపూడి భవనంలో మధిర నియోజకవర్గ జోన్ కన్వీనర్ల సమావేశం చింతలచెరువు కోటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ రైతులందరికీ ఋణమాఫీ విషయంలో రేషన్ కార్డుతో సంబంధం లేకుండా చేయాలన్నారు. నాలుగో విడత ఋణమాఫీ వెంటనే ప్రకటించాలని, అలాగే అర్హులందరికి ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, మహిళలకు రూ. 2500 పథకాన్ని అమలుపరచాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్, మడుపల్లి గోపాలరావు, శీలం నరసింహారావు, దివ్వెల వీరయ్య, ముదిగొండ, మధిర టౌన్ రూరల్ మండల కార్యదర్శి బట్ట పురుషోత్తం, మండవ ఫణేంద్ర కుమారి, మందా సైదులు, ముదిగొండ, చింతకాని, బోనకల్, మధిర టౌన్, రూరల్, ఎర్రుపాలెం జోన్ కన్వీనర్లు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిని పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యం





-లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

-మంత్రి పొంగులేటి,ఎంపి రఘురామరెడ్డి, చైర్మన్ రాయలకు పూర్ణకుంభంతో స్వాగతం

-మంత్రి పొంగులేటి ప్రసంగానికి విద్యుత్ అంతరాయం

**నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్తః**

చారిత్రాత్మకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రసిద్ధి చెందిన నేలకొండపల్లిని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మ ంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ ప్రాంతంలోని బౌద్ధస్థూపం, భక్తరామదాసు ధ్యాన మందిరం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం ప్రాంగణం నందు దాదాపు రూ.3కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన భక్తరామదాసు ఆడిటోరియంను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ మెంబర్ రామసహాయం రఘురామరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులకు భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం, భద్రాద్రి దేవస్థానం వారి ఆధ్వర్యంలో మేళతాళాలతో అర్చకులు సౌమిత్ర రమేష్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భక్తరామదాసు ధ్యాన మందిరంలో వారు పూజలు చేసారు. భక్తరామదాసు నూతన ఆడిటోరియంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేసారు. అలాగే, రాయగూడెం వద్ద గల ఎత్తిపోతల పథకం నుంచి రైతుల పంట పొలాలకు నీటిని ఆయన విడుదల చేసారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు భక్తరామదాసు ఆడిటోరియం నందు జరిగిన ప్రారంభ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతుండగా కొన్ని నిమిషాలు విద్యుత్ సరఫరా నిల్చిపోవడంతో మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రసంగం మధ్యలో ఆపాల్సి వచ్చింది. ఈ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భక్తరామదాసు జన్మస్థలంలో నూతన ఆడిటోరియంను ప్రారంభించడం తన అదృష్టమని ఆయన చెప్పారు. భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లిని ప్రపంచానికి చాటి చెప్పాలని ఆయన అన్నారు. ఈ ఆడిటోరియంలో ఉంటే ఎంతో ప్రశాంతత కన్పిస్తుందని చెప్పారు. ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం ఏవిధంగా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు. భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేసారన్నారు. మార్పు రావాలని ప్రజలు తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ఆయన చెప్పారు. భద్రాద్రి రాములోరి కోసం భక్తరామదాసు ఎన్నో ఇబ్బందులు పడ్డాడో తెలుసునని, తెలంగాణా రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ళ రాజ్యమని ఆయన చెప్పారు. ఈ ప్రభుత్వానికి భక్తరామదాసు ఆదర్శమని ఆయన చెప్పారు. ప్రజలుకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తాం, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేస్తామని ఆయన చెప్పారు. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ భక్తరామదాసు త్యాగమయ జీవితం, సేవాతత్పరతను వారు కొనియాడారు. అంతకు ముందు హనుమకొండకు చెందిన నృత్య కళాకారులు ప్రదర్శించిన నృత్యం, పలువురు గాయకులు ఆలపించిన భక్తరామదాసు కీర్తనలు సభికులను అందరిని అలరించాయి. భక్తరామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గురించి భక్తరామదాసు విధ్వత్ కళాపీటం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి వినతిపత్రం ఇవ్వగాస్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివృద్ధి పనుల చేపడతామని హమీా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, చెన్నారం ఎంపిటిసి మెంబర్ బట్టపోతుల నాగమణి, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మైసా శంకర్, మామిడి వెంకన్న, పెండ్యాల వాసుదేవరావు, వజ్జ శ్రీనివాసరావు, కడియాల శ్రీనివాసరావు, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, లక్కం ఏడుకొండలు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొడాలి గోవిందరావు, మీాసా నాగేశ్వరరావు, వందనపు నాగేశ్వరరావు, గుండా బ్రహ్మం, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, మంకెన వెంకటేశ్వరరావు, బట్టపోతుల కిరణ్, రాయపూడి నారాయణరావు,

గుడిబోయిన వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల అంజనీ, గోళ్ళ శ్రీనివాసరావు, కడియాల నరేష్, భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, ఒరుగంటి నారాయణరావు, పలువురు జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి

-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

రైతులకు రుణమాఫీ చేస్తామని హామీఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక ్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం లక్ష్మీ నగరం గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు లక్ష్మీనగరం గ్రామం వద్ద ఏపీజీ వీబీ బ్యాంకు ఎదురుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. రైతులకు రైతు భరోసా రూ.15 వేలు చెల్లించాలని,



దుమ్ముగూడెం మండలంలోని అన్ని బ్యాంకుల్లో రుణమాఫీ కొరకు 5843 మంది రైతులు అర్హులు కాగా .. కేవలం 3451 మంది రైతులకే రుణమాఫీ జరిగిందని, ఇంకా రుణమాఫీ కాని రైతులు 2391 మంది ఉన్నారని, ఇంకా 40 శాతం రైతులకు రుణమాఫీ అందలేదని ఆయన అన్నారు. రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి కార్యదర్శి కణితి రాముడు, నాయకులు జాని పాషా, దామెర్ల శ్రీనివాసరావు, కొత్తూరు సీతారా మారావు, నోముల రామిరెడ్డి, బొల్లి వెంకట్ రావు, దన్ని అప్పారావు, పొడియం సుబ్బారావు, మడకం రామారావు, మోతుక్కూరి శ్రీకాంత్, జుంజురి జైసింహా, జెట్టి రామకృష్ణ, జిలకర్ర గంగరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## శోభాయమానంగా శ్రీరామకోటి పుస్తకాల నిమజ్జనం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో రామ భక్తులు శ్రీరామకోటి లిఖించిన పుస్తకాలు బుధవారం సాయంత్రం గోదావరి ఒడి మార్గాన రామయ్యకు చేరే కార్యక్రమంలో అత్యంత శోభాయమానంగా సాగింది. ఈ తంతు మధ్యాహ్నం 3 గంటలకు సాంప్రదాయంగా మంగళ వాయిద్యాలతో అర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఊరేగింపుగా ఆలయం నుంచి తీసుకుని వచ్చి బ్రిడ్జిపై నుంచి పవిత్రగోదావరి నదిలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి చేతులమీదుగా నిమజ్జనం చేశారు. అదేవిధంగా ముందుగా అర్చకస్వాములు గోదావరి నదీపూజ, రామకోటి పుస్తకపూజ కార్యక్రమంలో వైభవంగా నిర్వహించారు. నిమజ్జనానికి ముందు ఊరేగింపు సమయంలో ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా పట్టణ సీఐ సంజీవరావు స్వయంగా పర్యవేక్షించారు. రామకోటి పుస్తకాల నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది, అర్చకులు రామభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయం నందు గైర్హాజరు ఉద్యోగులకు బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసాచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డాక్టర్ శేషగిరిరావు, ఎంవీటీసీ డిప్యూటీ మేనేజర్ రామకృష్ణ, డీవైపీఎం అవినాష్, పర్సనల్ ఆఫీసర్ వి.రామేశ్వరరావు, ఎస్ఈ మధుసూదన్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, ఏఐటీయూసీ నాయకులు సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని పోస్టు మెట్రిక్‌బాలుర వసతి గృహాన్ని స్థానిక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు చైర్మన్ హోదాలో తనిఖీ చేశారు. హస్టల్‌లో విద్యార్ధులకు భోజనం, పడక గదులు, స్నానాల గదులు పరిశీలించారు. హస్టల్ వార్డెన్ ఇక్కడ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వంటశాల శుభ్రత పాటించాలని, విద్యార్ధులకు సమిష్టి భోజనం అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.చైతన్య, లీగల్ రిటైనర్ పీ.వెంకటేశ్వర్లు, తిరుమలరావు పాల్గొన్నారు.

# మువ్వా పద్మావతికి ప్రముఖుల నివాళి

ఖమ్మంకల్చరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త: ప్రముఖ కవి, విద్యావేత్త, మువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ చైర్మన్ మువ్వా శ్రీనివాసరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా స్థానిక హరితా గార్డెన్స్‌లో బుధవారం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురామిరెడ్డి, రాష్ట్ర సిపియం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సాగునీటి పారుదల కార్పొరేషన్ చైర్మన్ ముప్వా విజయబాబు, మువ్వా పద్మావతికి నివాళులు అర్పించి శ్రీనివాసరావు, లక్ష్మీదంపతులకు తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, యంయల్‌సి గోరటి వెంకన్న, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మాజీ యంయల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు





పోట్ల నాగేశ్వరరావు, తుళ్లూరి బ్రహ్మయ్య, యువజన నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్య, ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, సిపియం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి బోగినేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్య సంఘాల బాధ్యులు గుర్రం కాంతారావు, కాటేపల్లి నవీన్‌బాబు, చల్లా శేషగిరి, యం.వీరారెడ్డి, పి.రవిమారుత్, సాంబశివారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రం, వ్యాపార ప్రముఖులు బొమ్మ రాజేశ్వరరావు, మేళ్ల చెరువు వెంకటేశ్వరరావు, కురివెళ్ల ప్రవీణ్, నాయకులు సాధుర రమేష్‌రెడ్డి, మద్దినేని బేబి స్వర్ణకుమారి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వివిధ కుల సంఘాల బాధ్యులు కవులు, రచయితలు, న్యాయవాదులు, సాహిత్యవేదిక కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదాపై నేడు సమావేశం

ఖమ్మం, ఆగస్టు 21, ప్రభాతవార్త: ప్రభుత్వ నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా ప్రతిపాదనపై చర్చకు ఖమ్మం కలెక్టరేట్‌లో నేడు సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇట్టి సమావేశం ఉదయం 10.30 గంటల నుండి చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఇట్టి కొత్త రెవిన్యూ చట్టంపై సంప్రదింపుల సమావేశానికి, మేధావులు, ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, రైతులు పాల్గొననున్నట్లు ఆయన అన్నారు. ఇట్టి సమావేశంలో వెలిబుచ్చిన బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్

కార్పొరేషన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



నగరంలోని డంపింగ్‌యార్డ్‌లో అంతర్గత మెటల్ రోడ్ల పనులకు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ బుధవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మున్సిపల్ సాధారణ నిధులు నుండి 20లక్షల రూపాయలతో పనులను చేపట్టనున్నట్లు నగర మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, 60వ డివిజన్ కార్పొరేటర్ బండి నీరజన్‌తో పాటు ఈఈ కృష్ణలాల్, డిఈ ధరణి, సిపిఐ నాయకులు బోడ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి అడ్వకేట్ కన్వెన్షన్ వారి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మంలీగల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:




ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఓబిసి అడ్వకేట్ కన్వెన్షన్ వారి ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఓబిసి అడ్వకేట్ కన్వెన్షన్ ప్రోగ్రాం ఆగస్టు 25న హైదరాబాద్‌లో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి వెల్ఫేర్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమలరావు మాట్లాడుతూ దేశంలో కుల గణన జరగాలని అలా జరిగితే ఓబిసిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మరికొంత మంది సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ కులగణన జరగాలని ఓబిసిలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఓబిసి అడ్వకేట్ కన్వెన్షన్ అధ్యక్షుడు వి.ఎం.కృష్ణ, ఎస్.నరేందర్, బిక్షమయ్య, ఖమ్మం సీనియర్ న్యాయవాదులు,మేకల సుగుణరావు, జహీర్‌అలీ, రాపూరి నర్సింహారావు, మలీదు నాగేశ్వరరావు,షేక్ లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావు,మరీదురామారావు, ఆకుల శేఖర్‌బాబు, చింతల వెంకట్, టి.వెంకటనారాయణ, జి.వీరభద్రం తదితరులుపాల్గొన్నారు.




## ఖమ్మం వ్యవసాయ అధికారిగా డి.పుల్లయ్య

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారిగా డి.పుల్లయ్య నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఆయన ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేశారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారిగా 2020 నుంచి ఇప్పటి వరకు పనిచేసిన ఎం.విజయనిర్మల మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో డి.పుల్లయ్యను నియమిస్తూ వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

**– రైతు శిక్షణ కేంద్రం డిడిగా అభిమన్యుడు –**

ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం డిడిగా అభిమన్యుడు నియమితులయ్యారు. ఆయన గతంలో భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాల్లో డిఏవోగా పనిచేసి ప్రస్తుతం నిజామాబాదన జిల్లాలో డిడిఏ (ఎఫ్‌టిసి)గా పనిచేస్తున్నారు. కాగా ఆయన బదిలీపై ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం డిడిగా వచ్చారు. ఇప్పటి వరకు ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం డిడిగా ఎం.విజయలక్ష్మి ఇంచార్జి బాధ్యతలు నిర్వహించారు.

## అమేర్ అలీఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జావిద్




ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: శాసన మండలి (యంఎల్‌సి) సభ్యుడిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన అమేర్ అలీఖాన్‌ను హైదరాబాద్‌లో బుధవారం ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఉర్దూ జర్నలిజంలో పేరిని గన్నా సియాసత్ దినపత్రిక ఎడిటర్‌గా సామాజిక సేవా కార్యక్రమాలలో ఒక సామాజిక కార్యకర్తగా అమేర్ అలీఖాన్ చేస్తున్న కృషిని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసింది. వీరి తండ్రి జాహేద్ అలీఖాన్ కూడా పత్రికా పరంగా సామాజిక సేవల పరంగా ఖ్యాతి గడించారు. ముస్లిం మైనార్టీల పక్షపాతిక కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుండి ముస్లిం మైనార్టీల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరిస్తూ వస్తుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని ఈ సందర్భంగా ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరించేందుకు ఆ సమస్యల పట్ల ఎంతో అవగాహన కలిగిన అమేర్ అలీఖాన్ చిత్తశుద్ధితో పనిచేస్తారని నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందన్నారు. శుభాకాంక్షలతో పాటు మైనార్టీల సమస్యల సాధనకై ఆయనతో పాటు తాను కూడా పాటుపడతానని జావేద్ ప్రకటించారు.

# అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసిన కలెక్టర్

ఖమ్మం,ఆగస్టు 21, ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని విశిష్ట సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించి, బదిలీపై పొరుగు జిల్లాకు



వెళుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావులను కలెక్టర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డీవో సన్యాసయ్య, డీఆర్వో ఎం.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్‌కు ఆత్మీయసత్కారం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ బదిలీపై గోదావరిఖని వెళుతున్న సందర్భంగా ఏరియా ప్రైవేటు సెక్యూరిటీగార్డుల ఆధ్వర్యంలో బుధవారం ఆత్మీయవీడ్కోలు సత్కారం నిర్వహించారు. పూలమాలలు, శాలువాలతో షబ్బీరుద్దీన్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, విశ్వాస్‌యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఎస్డీ.నాసర్‌పాష, ఎ.మంగీలాల్, జమ్మేదార్ షేక్ అక్బర్, రాములు, జె.నర్సింహారావు, సుధీర్, విశ్వేశ్వరరావు, రాజనర్సు, శేఖర్‌బాబు, ఖాసిం, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్ టెస్ట్‌లకు అనుమతించాలి

**- ఏరియా ఎస్వోటూ జీఎంకు ఆపరేటర్ల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈపీ ఆపరేటర్ల సీగ్రేడు పదోన్నతులకు సంబంధించి అర్హులుగా గుర్తించి గ్రేడ్ టెస్ట్‌లకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ ఏరియా ఆపరేటర్ల ఆధ్వర్యంలో బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు ప్రతాప్‌రెడ్డి, అనిల్, సంతోష్‌కుమార్, యాకూబ్‌పాష తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎంపీని కలిసిన ఐఎన్‌టీయూసీ నేత వెలగపల్లి జాన్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :

మహబూబాబాద్ పార్లమెంటు ఎంపీ బలరాంనాయక్‌ను బుధవారం హైదరాబాద్‌లో మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ మాజీ వైస్‌ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్ కలిశారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గాల ప్రజలు రైలు సౌకర్యాలు సరిగాలేక ఇబ్బందులు పడుతున్నారని, మణుగూరు రైల్వేస్టేషన్ నుంచి రద్దయిన అన్ని ట్రైన్లను పునరుద్దరించాలని కోరినట్లు ఆయన తెలిపారు.



## మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

**- మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె బుధవారం పీవీకాలనీలోని హెచ్ఎంఎస్ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఆర్జీ-1లో మహిళా ఉద్యోగి జె.స్వప్నపై దాడి జరిగినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ దాడిపై యూనియన్ల నాయకులు ఎందుకు మాట్లాడట్లేదో చెప్పాలని అన్నారు. ఎక్కువశాతం సింగరేణి సంస్థలో దళిత మహిళా ఉద్యోగులపైనే దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులపై సింగరేణి యాజమాన్యం, యూనియన్ల నాయకులు ఎవ్వరూ స్పందించడంలేదన్నారు. ఇప్పటికైనా స్వప్నపై దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## హెల్త్‌క్యాంపులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 21 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్యనగర్, కొండాయిగూడెం, చిక్కుడుగుంట గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపులో డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిషాంత్‌రావు ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సత్తెమ్మ, వీరస్వామి, రాంప్రసాద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ అంతం-మాలల పంతం

అశ్వాపురం,ఆగస్టు21,ప్రభాతవార్త.



ఎస్సీ వర్గీకరణ అంతం మాలల పంతం అని నినాదాలు చేస్తూ బుధవారం మాల సంఘాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. మండలకేంద్రంలో వ్యాపార సముదాయాలు ప్రైవేటు విద్యాసంస్థలు బంద్‌లో భాగంగా మూసివేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలని, ఎస్సీలందరూ కలసివుంటేనే బాగుంటుందని వర్గీకరణను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గతంలో వర్గీకరణ చేపట్టినపుడు టిడిపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఏ పరిస్థితి వచ్చిందో, మాలల జోలికివస్తే కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు అదే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలసంఘాల జేఏసీ నాయకులు చెట్టి సురేష్ కాలువ సంసోన్ మేకల భాస్కర్ పిట్టా శ్రీనివాస్ వెన్న అశోక్ వెన్న సంగీతరావు చెలికాని శ్రీను రాజు కృష్ణ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు బంద్ విజయవంతం

చర్ల, ప్రభాతవార్త :

ఇటీవల ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని, దీని వలన ఎస్సీ ల్లో విభజన ఏర్పడే అవకాశం ఉందని జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఏడెల్లి గణపతి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మాల సామాజిక వర్గం నేతల పిలుపుమేరకు మండలంలో తోటమళ్ళ రమణమూర్తి, రాష్ట్ర కొంగూరు రమణారావు, దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు, కోడిరెక్కల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బంద్‌ను విజయవంతం చేశారు. ఉదయం నుంచే ద్విచక్ర వాహనాలు, ఆటోలతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తూ వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు, విడిపోతే పడిపోతాం, కలిసి ఉంటే పడగొడతాం అనే నినాదాలు చేశారు. బందర్‌కు సహకరించిన వ్యాపారస్తులకు, ప్రైవేటు రంగ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. మోతుకూరిప్రభాకర్, రుంజా రాజా, తోటమళ్ళ గోపాల్‌రావు, తోటమళ్ళ విజయరావు, తోటమళ్ళ రవికుమార్, మైన ప్రభుదాస్, తోటమళ్ళ కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ, బండి అఖిల్, చీదరగడ్డ వినోద్, రుంజ సోను, చినిగిరి సుధాకర్, కర్రీ చింటూ, అబిషేక్, బండి దాసు, రుంజ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

కరకగూడెం,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని చొప్పాల పంచాయితీ పరిధిలో రూ.19 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 4 సీసీ రోడ్లు బుధవారం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగాప్రారంభించడం జరిగింది.అలాగే తుమ్మలగూడెం, అనంతారం, పద్మాపురం,గ్రామ పంచాయితీ పరిధిలో రూ.21 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.అనంతారం మండల గ్రామ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కరకగూడెం ప్రాథమిక ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులందరికి 2లక్షల రూ.రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు.పినపాక నియోజక వర్గానికి ఏడాదికి 3500 ఇందిరమ్మ ఇళ్ల వస్తాయని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల నిర్మిస్తామని భరోసా కల్పించారు.కరకగూడెం మండలం ను నాహయాంలోనే జరిగిందని ఈ మండలాన్ని అభివృద్ది చేసే బాధ్యత నాదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మాజీ ప్రజా ప్రతి నిధులు నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో నవోదయ పాఠశాల నిర్మాణం చేపట్టాలి

అశ్వాపురం,ఆగస్టు21,ప్రభాతవార్త.



గత సంవత్సరం కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి ఒక నవోదయ పాఠశాలను కేటాయించినపుడు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు చొరవతో ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలం మొండికుంట పంచాయతీలోని బీజీకొత్తూరు గ్రామ సమీపంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు 30ఎకరాల భూమిని కేంద్రప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని ఆ స్థలంలో నవోదయ పాఠశాలను నిర్మించాలని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీజీకొత్తూరు నుండి పాఠశాలకు కేటాయించిన స్థలంవరకు బిటి రోడ్డు నిర్మాణానికి 1.50కోట్ల రూపాయలు మంజూరు చేయించి,గత అక్టోబర్ మాసంలో రేగా కాంతారావు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో నవోదయ పాఠశాలను నిర్మిస్తే గిరిజన బడుగు బలహీనవర్గాల విద్యార్థులను నాణ్యమైనవిద్యతో బావిభారత పౌరులుగా తీర్చిదిద్దవచ్చని,స్థానిక శాసనసభ్యులు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ దృష్టి సారించి నవోదయ పాఠశాలను నిర్మించాలని కోరారు.

## భారత్‌బంద్ విజయవంతం

సారపాక, ప్రభాతవార్త :

మాలమహానాడు ఆధ్వర్యంలో భారత్‌బంద్‌కు పిలుపునివ్వడంతో స్థానిక మాల సంఘాల నాయకులు భారత్‌బంద్‌కు శ్రమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుత .. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వాలు శ్రద్ధ చూపించడంలో ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారని, దీనిపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, ముఖ్యంగా అన్నదమ్ముళ్లా కలిసి ఉండే ఎస్సీలను విడదీసి పాలిస్తున్నారని, ఈ వర్గీకరణకు ఎస్సీ మాలలు అంగీకరించడం లేదని అన్నారు. బంద్‌కు సహకరించిన వ్యాపార్థులకు, విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. మాలమహానాడు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పుట్టి శ్రీను, మండల అధ్యక్షుడు తుమ్మల కిరణ్, మహిళా మండల అధ్యక్షురాలు గొనె రేణుకా, మేకల శేషమ్మ, కొట్టే అనిల్, పాలకుర్తి ప్రభాకర్, తమ్మళ్ళ నాగేంద్ర, చెలికాని రమేష్, చెలికాని శివ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుల చిత్తశుద్ధిలోపమే మహిళలపై లైంగిక దాడులకు కారణం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: కలకత్తాలోని ఆర్జీకార్ ప్రభుత్వ వైద్యశాలలో జూనియర్ డాక్టర్ మౌమితపై అత్యంత పాశవికంగా అత్యాచారం, హత్యచేసిన దోషులను వెంటనే శిక్షించాలని పాలకుల చిత్తశుద్ధిలోపం వల్లనే ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పీవోడబ్ల్యూ నాయకురాలు సుగుణ, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేశ్ అన్నారు. ఈ మేరకు మెడికోపై జరిగిన అత్యాచార, హత్యకు నిరసనగా పోలారంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణకు అనేక చట్టాలున్నా వాటిని అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మనువాద భావాజలంలో మహిళలను విలాసవస్తువులుగా పిల్లలు కనే యంత్రాలుగా భావిస్తున్నారని మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తున్న దేశంలో చట్టసభల్లో ఉండే మంత్రులు, ఎంపీలు మహిళల పట్ల వారి వేషధారణపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుస్తీపోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పథకాలను సాధించిన రెజ్లర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజేపి నేత బ్రిజిభూషణ్ చరణ్‌కు మోడీ ప్రభుత్వం అండగా నిలిచిందని ఇలా దేశంలో అనేక సంఘటనల గురించి వారు ప్రస్తావించారు. ఇప్పటికైనా మహిళల రక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగాలని లేని పక్షంలో అనేక ఆందోళనలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రావు, కళ్యాణి, మేఘన, లక్ష్మి, సమ్మక్క, అమల, పూజా, ధరణి, ప్రియతి, సారలమ్మ, మనోహర్, సంజూ, దిలీప్, చంటి, సుగుణ తదితరులు పాల్గొన్నారు

# ఇల్లెందు ఏరియాలో ఘనంగా 75వ వనమహోత్సవం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం, జేకే ఉపరితలగని ఆవరణలో సింగరేణి సంస్థ పిలుపు మేరకు బుధవారం 75వ వన మహోత్సవ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపరితలగనుల్లో 12వేల మొక్కలను నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం జాన్.ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు, పెళ్లిరోజున మొక్కలను నాటాలని పేర్కొన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షరిస్తే భావితరాలకు కాలుష్యరహిత పర్యావరణాన్ని అందించిన పేరు దక్కుతుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సింగరేణి వ్యాప్తంగా వన మహోత్సవాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని మొక్కలను నాటుతూ సంరక్షిస్తుందని అన్నారు. గనులు, విభాగాలతో పాటుగా సింగరేణి ప్రాంతాలలో సైతం పండ్లు, పూలు తదితర ఉపయోగకర మొక్కలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జి.వి.మోహన్‌రావు, పీవో శ్రీనివాస్, మేనేజర్ సౌరభ్‌సుమన్, డీజీఎం ఫారెస్ట్‌హరినారాయణ, ప్రాజెక్టు ఇంజినీర్ శివ శంకర్, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం బ్రాంచి కార్యదర్శి బి.నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# జవహార్ స్కూల్‌లో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం



ఇల్లెందు ౯, ప్రభాతవార్త: పట్టణం కొత్తబస్టాండ్ వద్ద గల జవహర్ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు సంబందించిన వాల్ పోస్టర్‌లను ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ప్రారంభించారు. బుధవారం పాఠశాలలో ఓసెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, జవహార్ స్కూల్ కరస్పాండెంట్, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ వెంకటస్వామి మాట్లాడుతూ 10వ తరగతి ఫెయిల్ అయ్యి, చదువుకు దూరమైన వారు ఈ ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎటువంటి విద్యార్హత లేకుండా ఓపెన్ స్కూల్ ద్వారా సునాయసంగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ఆసక్తిగల ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చని అన్నారు. మరిన్ని వివరాలకు అడ్మిషన్లకై 9849602072 నంబర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

# నేడు అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన



గుండాల, ప్రభాతవార్త: గుండాలలో నేడు అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శ్రీ అభయాంజనేయస్వామి ప్రతిష్టాపన కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సంబందించిన పూజా కార్యక్రమాలను బుధవారం ప్రారంభించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గురువారం 8.35 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట మహాకార్యక్రమంను బ్రహ్మశ్రీ రామకృష్ణ శర్మ, ఆలయ అర్చకులు శ్రీరంగంసనత్ కుమార్‌స్వామి గార్ల ఆధ్వర్యంలో ఏకాహ్నిక దీక్షతో పూజాకార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు తిరుక్కోళ్లూరి వెంకటే శ్వర్లు- హరిప్రియ (పట్వారి వెంకన్న), విగ్రహ ప్రతిష్ట దాతలు కీర్తిశేషులు మానాల శాంతమ్మ-భద్రయ్యల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందాలని విజ్ఞప్తి చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### అరెస్ట్‌లను నిరసిస్తూ రాస్తారోకో

ఇల్లెందు, ఆగస్టు 21 ప్రభాతవార్త: హైదారామాద్‌లో మధ్యహ్నాభోజన కార్మికుల అరెస్ట్‌లను నిరసిస్తూ బుధవారం మండలంలోని సుదిమళ్ల వద్ద ఐసిడిఎస్ ఇల్లెందు ప్రాజెక్ట్ కమిటీ(సిఐటియు) ఆధ్వర్యంలో మహిళలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకురాలు ఈసం వెంకటమ్మ మాట్లాడుతూ హైదారాబాద్‌లోని విద్యాశాఖ కమీషనరేట్ కార్యాలయం వద్దకు వెళుతున్న క్రమంలో కార్మికులను అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత పాలకుల లాగానే వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. తక్షణమే కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నబి, కృష్ణ, సంధ్య, వనజ, దయావతి, కుమారి, దేవేంద్ర, అరుణ, మరియా తదితరులున్నారు.

### ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: రాష్ట్రంలోని రైతులందరికీ ఎన్నికల ముందు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని నేడు అందుకు భిన్నంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఇల్లెందు పట్టణ బీఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఈ మేరకు విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు 22వ తేదీ ఉదయం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మండల,నియోజవర్గ కేంద్రాలలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రైతు రుణమాఫీని ఎటువంటి షరతులు లేకుండా అందరికీ వర్తింప చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రేపు నిర్వహించే ధర్నా కార్యక్రమానికి ఇల్లెందు పట్టణ, మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ఇల్లెందు ఏడీఏకు ఘనంగా సన్మానం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు డివిజన్ టేకులపల్లి, ఇల్లెందు మండలాల అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌గా 7 సంవత్సరాలు విధులు నిర్వహించి అందరిమన్ననలు పొందిన శ్రీవాణి బదిలీపై ఎళ్తున్న క్రమంలో మాజీ రైతు సమన్వయ కమిటీ రాష్ట్ర సలహాదారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జిల్లా డైరెక్టర్ జనగం కోటేశ్వర్‌రావు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. బుధవారం స్థాణిక వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మానం కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రెండు మండలాల రైతులకు ఎప్పుడు అందబాటులో ఉంటూ రైతులు వేయాల్సిన పంటలపై సలహాలు, సూచనల ఇవ్వడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబందు, రైతు భీమా, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు చేసిన రూ.రెండు లక్షల రుణమాఫీపై ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేదని అన్నారు. ఏడు సంవత్సరాల కారలంలో రైతుల, ప్రజల, ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందిన ఏడీప భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో ఏడీప లచ్చిరాం, ఏవో సతీశ్, ఏవో రామకృష్ణ, ఏఈవో యశ్వంత్, ఏఈవో వంశీ, ఏఈవో సందీప్, ఏఈవో ప్రవీణ్, బీటీఎం రేవతి తతదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట పెట్రోల్‌తో మహిళ నిరసన



**పాల్వంచ టౌన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:**
తనకు జీవనాధారమైన డబ్బాను మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి ఎలాంటి నోటీసు ఇవ్వకుండఆర పగలగొట్టించారని, తనకు తీరని నష్టం జరిగిందని, తనకు న్యాయం చేయాలని కోరుతూ సదరు మహిళ మున్సిపల్ కార్యాలయం ఎదుట పెట్రోల్ బాటిల్‌లో బైఠాయించింది. తనకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడే కూర్చుంటానని అన్నారు. అధికారులు స్పందించకపోతే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. తన ఆవేదనను వ్యక్తం చేసింది. డబ్బా కొట్టుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, దాని విలువ రూ.10 వేలు ఉంటుందని, తమ కుటుంబాన్ని పోషిస్తున్న డబ్బా కొట్టు ఇప్పుడు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు తనకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

## పలు గ్రామాలలో హెల్త్ క్యాంపు ఏర్పాటు

**బోనకల్ ఆగస్టు 21, ప్రభాతవార్త :**
ముష్టికుంట్ల, కలకోట, మోటమర్రి గ్రామాల్లో హెల్త్ క్యాంపు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరాలు ఉన్న కారణంగా ఈ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి ప్రజలకు మందులు ఇచ్చి అవసరమైన వారికి పరీక్షలు, అందరికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు కూడా ఇంటి చుట్టూరా పరిసరాల పరిశుభ్రత పాటించి వారి ఇండ్లల్లో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాల్సిందిగా సూచించారు. ఇండ్లలో పాత టైర్‌లు, పూల కుండీలు, కూలర్‌లు, ఫ్రీజ్ వెనుక కంటైనర్ వీటిలో నిల్వ ఉండే నీటిలో దోమలు ఎక్కువ పెరుగుతాయి. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పటం జరిగింది. వారంలో 2సార్లు అనగా మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు జరుగుతాయి. సిబ్బందికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సిందు, కలకోట మోటమర్రి, ముషనఇటకుంట ఎఎన్ఎం, పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలో సమస్యలను పరిష్కరించండి

**కామేపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**
టీఎస్‌పీఈయు 1535 యూనియన్ ఆధ్వర్యంలో ఎన్‌పీడీసీఎల్ సంస్థలోని సమస్యలను పరిష్కరించాలని సీఎండీ కే.వరుణ్‌రెడ్డికి బుధవారం విన్నవించారు.అన్ని ఎంఆర్‌టీ డివిజన్‌లో అనేక సంవత్సరాల నుండి పదోన్నతులు రాక ఒక్కటే క్యాడర్‌లో ఉండి క్రింద స్దాయి పోస్టులు లేక అనేక మంది కార్మికులు ఆర్దికంగా నష్టపోతు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.అదే విధంగా 2011 జేఎల్ఎం బ్యాచ్‌కు సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం రావాల్సిన సర్వీస్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఫీల్డ్ స్దాయిలో పదోన్నతి రాకుండా ఉన్న కార్మికులకు కూడా వెంటనే పదోన్నతి కల్పించాలని కోరారు.డిప్లోమా పూర్తి చేసి కొన్ని సంవత్సరాలు కావస్తున్న సబ్ ఇంజనీర్‌గా కన్వర్షన్ రాని వో అండ్ ఎం కార్మికులకు వన్ టైమ్ బేసిక్‌లో సబ్ ఇంజనీర్‌గా కన్వర్షన్ అడగటం జరిగింది.అన్ని గ్రేడ్స్ ఆర్టీజన్ కార్మికులకు అప్ గ్రేడ్ ప్రమోషన్స్ కల్పించి ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, క్రింది స్దాయి ఖాళీ పోస్టులు జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, డబ్ల్యుఎంఎస్ భర్తీ కోరుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, గత 5సంవత్సరాల క్రితం కొత్తగా ఏర్పాటు చేసిన సెక్షన్స్‌లో వో అండ్ ఎం సిబ్బంది పోస్టులు మంజూరు చేయాలని సీఎండికి విన్నవించారు.దీంతో స్పందించిన సీఎండి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంపెనీ అధ్యక్షులు, కార్యదర్శి ముడిక శ్రీనివాస్, బీవీఎస్ మూర్తి, బి.సత్యనారాయణ, పాల్గొన్నారు.

## భూక్యా సోని మృతి తీరని లోటు

**కామేపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
గోపాలపురంతండాకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా సుమన్‌నాయక్ నాయనమ్మ భూక్యాసోనీ మృతి తీరని లోటని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్ అన్నారు.బుధవారం సోనీ దశదిన కర్మలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల వేణు, ముక్తి సాంబశివరావు, అజ్మీర శివ, లావుడ్యా వినోద్, అజ్మీర కృష్ణా, భూక్యా సీతారాములు, గండు సాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తంగిళ్ళపల్లి తిరుపతయ్య, బి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం అశ్వారావుపేటలో గల హోమియో వైద్యశాలలో బుధవారం ఉచిత



వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఆయుష్ ప్రోగామ్ మేనేజర్ డాక్టర్ మహేష్ గౌడ్ పర్యవేక్షణలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నంద్యాల దీపిక ఆధ్వర్యంలో మధుమోహం, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, అజీర్తి, కడుపులో మంట, దగ్గు, ఉబ్బసం, స్త్రీ సంబంధిత వ్యాధులు తదితర వ్యాధులకు సంబంధించి హోమియో మందులను అవసరమైన వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ జి జ్యోతి, ఎస్‌సిఎస్ బి విజయ్ కుమార్, దిద్దుబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలను సందర్శించిన ఇంచార్జి ప్రిన్సిపాల్



**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎన్ గోపి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో మౌలిక వసతులను పరిశీలించి ప్రథమ సంవత్సర విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనితను కలిసి విద్యార్థులకు తరగతుల నిర్వహణకు తమ కళాశాలలో తరగతి గదులను కేటాయించాలని కోరారు. కాగా ఆమె కొన్ని గదులను కేటాయించారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వచ్చే సోమవారం నుండి తరగతులు ప్రారంభం అవుతాయని ప్రిన్సిపాల్ గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవిఆర్ కళాశాలఅధ్యాపకులుసాహెబ్,చెన్నారావు,వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు పసుమర్తి సూర్యం

**కొణిజర్ల, ఆగస్టు 21,, ప్రభాతవార్త :**
మండల పరిధిలో తణికెళ్ళ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అమరజీవి పసుమర్తి సూర్యం 9వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం స్దానిక గ్రామ సీపీఐ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు సూర్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్ధి వర్గ సభ్యులు యర్రా బాబు మాట్లాడుతూ.... సూర్యం జీవితాంతం ఆదర్శ కమ్యూనిస్టుగా పనిచేశారని కొనియాడారు. గ్రామ కార్యదర్శిగా, గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు ఆయన చేసిన సేవలు శ్లాఘనీయమని అన్నారు. గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా తనదైన శైలిలో పరిష్కరించే వారని అన్నారు. రేషన్ షాపు డీలర్‌గా పనిచేస్తూ మండల రేషన్ షాపుల డీలర్స్ అధ్యక్షులుగా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. గ్రామంలోని విద్యుత్ సభ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన తన సొంత విలువైన భూమిని విరాళంగా అందజేశారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గడల సీతారామయ్య, పీవీ రావు, కనపర్తి విష్ణుమూర్తి, యాసా వెంకటేశ్వరరావు, పాపట్ల యేసు, పెదమల్ల రతమయ్య, యాసా సత్యనారాయణ, లేడిబోయిన గోపాల్‌రావు, సీపీఎం గ్రామ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, సూర్యం కుమారులు శంకర్‌రావు, సత్యం, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధువులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన



**దమ్మపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా దమ్మపేట మండలంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట జాతీయ కన్వీనర్ జి చెన్నయ్య భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలో చేపట్టిన బంద్‌లో మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలు, బ్యాంక్‌లను బంద్ చేయించారు. ఈ క్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షులు బొజ్జ రమేష్, పసుపులేటి సాంబశివరావు, జక్కం సాయి, దారా రంగారావు, పెంకే లక్ష్మణరావు, బొజ్జ గాంధి, వింజరపు పండు, రఘు, సీతారాం బాబు, సునీల్, అరవింద్, వలపర్ల భరత్, యశ్వంత్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
రైతులకు ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రింగ్‌రోడ్ సెంటర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న రూ.2లక్షల రుణాన్ని మొత్తం వెంటనే మాఫీ చేయాలని కోరుతూ రైతులు నిరసన చేపట్టారు. మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి వారికి మద్దతు తెలిపారు. జల్లిపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే రుణమాఫీ అమలు చేసి మాటనిలబెట్టుకోవాలని అన్నారు. గురువారం అశ్వారావుపేటలో చేపట్టే ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి బజారయ్య, జుజ్జురపు శ్రీరామమూర్తి, గంధం ఆనంద్, తగరం హరి, చరణ్, సూరి పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో సీపీఐలో చేరిక

**బోనకల్, ఆగస్టు 21,, ప్రభాతవార్త :**
సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సీపీఐ శాసన పక్ష నేత కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా గిరిప్రసాద్ భవన్ ఖమ్మంలో ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కొంగర భాస్కర్‌రావు, బోళ్ళ ప్రసాదరావు, చిరునోముల గ్రామానికి చెందిన రైల్వే రిటైర్ట్ ఉద్యోగి గుంపుల జయరాజులను పార్టీ కండువాను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్‌రావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, ఏనుగు గాంధీ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ముష్టికుంట్ల సీపీఐ శాఖ కార్యదర్శి బొడ్డుపల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రఘురామిరెడ్డిని కలిసిన పిసిసి కార్యదర్శి కట్ల

*వైరా, ఆగస్ట్21,ప్రభాతవార్త:*

ఖమ్మంలో జరిగిన కాంగ్రేస్ నాయకులు ముఖ్య సమావేశం అనంతరం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డిని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కలిసి పలు విషయాలపై చర్చించారు. కాంగ్రేస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను గుర్తించి పదవులు అందించాలని కాంగ్రేస్ పార్టీకి కార్యకర్తలే బలమని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని అందరిని కలుపుకొని పోయి కార్యక్రమాలు నిర్వహిస్తానని రఘురామిరెడ్డి తెలిపారు. కార్యకర్తలకు కలిసికట్టుగా పని చేయడంతో నేను ఎంపిని అయ్యానని తెలిపారు. కలిసిన వారిలో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ల నాగరాజు, వెంపటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.






### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# చట్ట విరుద్ధంగా అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు

## జిల్లా జడ్జి పాటిల్ వసంత్, కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, ఆగస్టు 21 - ప్రభాతవార్త:*

చట్టవిరుద్ధంగా అబార్షన్లు చేస్తే కఠిన చరర్యలు తీసుకుంటామని, ఆడ, మగ అంటూ గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే అనుమతులు రద్దు చేస్తామని, బృణహత్యలు నేరమని, రుజువైతే కఠిన చర్యలు తప్పవని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జడ్జి కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు.







కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా బహుళ సభ్య అధికార కమిటీ సమావేశం బుధవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చట్టవిరుద్ధంగా అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచచరించారు. ఆడపిల్లని ఎదగనియాలని, ఆడ, మగ అంటూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే పీసీ పీఎన్‌డీటీయాక్టు ప్రకారం ఆయా ఆస్పత్రుల అనుమతులను రద్దు చేయాలని సూచించారు. ఆడపిల్లలపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రులను నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు. డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, డాక్టర్ చైతన్య, డాక్టర్ బాలాజీ, డిప్యూటీ డెమో ఫ్రైజ్ మొహినుద్దీన్, డీసీపీవో కుమారి పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




*వైరా, ఆగస్ట్21,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైరా ఇందిరమ్మ కాలనీకి చెందిన తిరుపతిరావుకు కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.5వేలను డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుండ్రు శ్యామ్‌బాబు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ జీవనోపాధి లేక ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నందున సహాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, జెడ్‌సి వుండ్రు వరలక్ష్మి, సెక్రటరీ జాలా పుల్లారావు, జాలా మహాలక్ష్మి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ధర్నాను జయప్రదం చేయండి

*వైరా, ఆగస్ట్21,ప్రభాతవార్త:*

కాంగ్రేస్ ప్రభుత్వం అడ్డగోలు ఆంక్షలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వంపై బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నామని బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫి చేయాలని డిమాండ్ చేస్తూ వైరా మండలం, వైరా టౌన్ బిఆర్‌ఎస్ పార్టీ వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10గంటలకు వైరా తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా వైరా మండల,టౌన్ బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా ధర్నా ఉంటుందని వెంకటేశ్వర తెలిపారు. కావున రైతులు, రైతు అనుబంధ సంఘాలు నాయకులు, బిఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మా మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

## న్యూ లక్ష్మీపురం లో సీజనల్ వ్యాధులపై అవగాహన

*ముదిగొండ ఆగస్టు 21, ప్రభాతవార్త :*

గ్రామాల్లో డ్రైడేలు పాటిస్తూ ప్రజలకు సీజనల్ వ్యాధులపై పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఐకేపీ సిసి హరికృష్ణ సూచించారు. బుధవారం న్యూలక్ష్మీపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ దేగల సురేష్‌తో కలిసి వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, పరిసరాలు-పరిశుభ్రతపై ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీ, డ్వాక్రా మహిళలు, గ్రామ ప్రజలతో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా లాంటి వైరల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాఉ ఎక్కువగా ఉన్నందున సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలు వీధులు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాబట్టి ఆరోగ్య సిబ్బంది. అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయితీ సిబ్బందితో కలసి టీమ్‌లుగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాల-పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి వీధులలోని మురికి కాలువలలో బై-టెక్స్ లాంటి దోమల మందు పిచికారి



చేయాలని గ్రామ పంచాయితీ సిబ్బందికి ఆదేశించారు. వర్షపు నీరు నిలిచి ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో వారానకి ఒక్కరోజు ఫ్రై డే-డ్రై డే పాటిస్తు నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కిరణ్ మాధవి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మైత్రి, కిషన్, వీఓ కొట్టె సుభాషిణి, ఏఎన్ఎమ్ రత్నకుమారి, అమరావతి, ఉమ, అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, శన్ను, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కుల పంపిణీ




*వైరా, ఆగస్ట్21,ప్రభాతవార్త:*

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 185 మంది నిరుపేద లబ్దిదారులకు రూ.51లక్షలు విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, దొబ్బల సౌజన్య, కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వెంపటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు షరతులు లేకుండా రూ. 2లక్షల రుణమాఫీ చేయాలి...

*కారేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేసి తిరిగి పంట కొత్త రుణాలను బ్యాంకు ద్వారా అందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్వీ రాకేష్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గుగులోత్ తేజనాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్దానిక కారేపల్లి ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7నెలలు దాటిందని అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అనేక



హామీలు ప్రజలకు ఇచ్చిన ప్రకారం రైతాంగం ఎటువంటి ఆంఒలు లేకుండా రుణాలను పూర్తిగా రద్దు చేయాలన్నారు. బ్యాంకర్ల కొత్త రుణాలు అందరికీ ఇవ్వాలని, పంటల భీమా వెంటనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందించాలని కోరారు. కౌలు రైతులను గుర్తించుటకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, గిరిజనులకు గిరిజన ఇతరులకు పోడు సాగుదారులందరికీ సాగు హక్కులు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎటువంటి షరతులు లేకుండా రూ. 2 లక్షలు రుణమాఫీ తక్షణమే చేసి రైతాంగాన్ని ఇబ్బంది పెట్టకుండా రైతులను బ్యాంకు చుట్టూ తిప్పకుండా ఆంక్షలు లేకుండా కొత్త రుణాలను ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు తాటి పాపారావు, పాల అనిల్, బోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోండి

*తల్లాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త*



ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా కాలువలను, మురికి గుంటలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని వైద్యులు నీష్మ, శ్రీకాంత్, విజయ చందర్‌లు సూచించారు. బుధవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్త మిట్టపల్లి, బాలపేట, నూతనకల్ గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాలకు హాజరైన వారికి మన ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి నిల్వలు ఉన్నట్లైతే వాటిల్లో దోమలు వృద్ధి చెంది, జ్వరం కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, కావున ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు కొత్తా పెద్ద పుల్లయ్య, ఝాన్సీ లక్ష్మి, ఎఎన్ఎంలు పద్మ, శిరీష, రాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# రుణ మాఫీలపై రైతుల అనుమానాలను నివృత్తి చేయండి

### తహసీల్దార్‌లు, వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

*సత్తుపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార:*





కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా రైతు రుణ మాఫీ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మూడు దశల్లో అమలు చేసిన రైతు రుణ మాఫీ విధానంపై నియోజకవర్గంలోని ఆయా మండలాల రైతులకు అధికారులు అనుమానాలు నివృత్తి చేయాలని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, తహసీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తహసీల్దార్‌లు, వ్యవసాయశాఖ అధికారులతో బుధవారం రుణమాఫీ, ధరనీ భూ సమస్యలపై ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేవశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 31 వేల కోట్లు విడుదల చేసిందని, ఈ రుణ మాఫీ మూడు దశల్లో రైతులకు నేరుగా వారి వారి ఖాతాల్లో జమయ్యే విధంగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగింది. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని లబ్ది దారులు ప్రభుత్వం అమలు చేస్తానన్న రుణమాఫీ కొంత మంది రైతులకు అమలు కాలేదని పలు గ్రామాల లబ్ది దారులు తమ దృష్టికి తీసుకొచ్చారని, రుణ మాఫీ కాని రైతుల సమస్యలను సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు పరిశీలన చేసి ఆయా లబ్దిదారుల అనుమానాలను నివృత్తి చేయాలని ఎమ్మెల్యే డా. రాఘమయి అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చినటువంటి రుణమాఫీ హామీని ముందుగా రూ. 1 లక్ష రుణం ఉన్న రైతులకు మొదటి దశలో అమలు చేయగా, రెండవ విడత రూ. 1. 50 లోపు ఉన్న రైతుల రుణాన్ని మాఫీకి, మూడవ సారి ఆగస్టు 15న రూ. 2 లక్షలు రుణం ఉన్న రైతులకు నేరుగా వారి ఖాతాల్లోనే డబ్బులు జమ చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసి రైతులకు ఇచ్చిన రుణ మాఫీ మాటను నిలబెట్టుకున్నారని ఈసందర్భంగా ఆమె అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున రైతుల రుణాలను మాఫీ చేసిన రాష్ట్రాలు ఎక్కడా లేవని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పులు చేసి ఆర్థిక పరిస్థితి హస్తవ్యస్థంగా ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మూడు విడతల్లో రైతుకు రూ. 2 లక్షల రుణాన్ని మాఫీ చేసిన దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి గుర్తు చేశారు. ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రూ. 31 వేలకోట్లు విడుదల చేసి వారి ఖాతాల్లో జమ చేసి మాట నిలబెట్టుకున్నారని ఆమె అన్నారు.

ఈ రుణ మాఫీ అమలు కానటువంటి రైతులు ఎవరైనా ఉంటే వారి భూ వివరాలతోపాటు పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ సూచించారు. అదే విధంగా నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లోని తహసీల్దార్‌లతో ధరణి గురించి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తహసీల్దార్‌లు వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆయా తహసీల్దార్‌లకు ఎమ్మెల్యే రాఘమయి సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్‌లు యో గీశ్వరరావు, రాజు, తదితర తహసీల్దార్‌లతో పాటు వ్యవసాయశాఖ అధికారులు శ్రీనివాసరావు, రాంమ్మోహన్‌రావు, ప్రసాద్‌రాజు, పలు వ్యవసాయశాఖ అధికారులు, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు దోమ ఆనంద్, వెంకట అప్పారెడ్డి, భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, రాజబోయిన కోటేశ్వరరావు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజలారాణి, ఏఎంసి డైరెక్టర్‌లు వినుకొండ కృష్ణ, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# సింగరేణి క్వార్టర్స్‌లోని సమస్యలను పరిష్కరించండి

*సత్తుపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త:*



సత్తుపల్లి ఓపెన్ కాస్టు గనుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నివాసాల కోసం ఏర్పాటు చేసిన క్వార్టర్స్‌లో పలు సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని సింగరేణి యాజమాన్యం స్పందించి సమస్యలు పరిష్కరిం చాలని ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. జేవీఆర్ ఓపెన్ కాస్టు గనిలో పనిచేస్తున్నటువంటి కార్మికులు నివాసం ఉండేందుకు సింగరేణి యాజమాన్యం దాదాపు 350 క్వార్టర్స్ నిర్మాణాలు చేసి రెండేళ్లు పూర్తయింది. క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న కార్మికులు పలు సమస్యలు ఎదుర్కొంటు న్నామని, క్వార్టర్స్‌కు వెళ్లే దారిలో స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేక పోవడం వల్ల భయాందోళనతో జీవించాల్సి వస్తుందని, అదే విధంగా కాలనీ చుట్టూ లైటింగ్ లేక పోవడం వల్ల పలు ఇబ్బందులకు గురవుతన్నామని, అదే విధంగా ఆర్ఓ వాటర్ ప్లాంట్ లేక పోవడం కూడా ఇబ్బందులకు గురవుతున్నామని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలని, అదే విధంగా ఓపెన్ జిమ్ నిర్మాణం చేయాలని, ద్వారకాపూరి కాలనీ నుండి పీవి కాలనీకి వచ్చే రహదారి బ్రిడ్జి దగ్గర గుట్టలు ఏర్పడి రోడ్డు ప్రమాద బరితంగా ఉందని, తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జేవీఆర్ఓసీ ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్‌కు ఏఐటియుసి నాయకులు మరియు బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్య ప్రకాష్‌రావు, కోశాధికారి దమ్మాలపాటి నర్సింహారావు, ఫిట్ కార్యదర్శి జి. నర్సింహారావు, కె. వెంకటేశ్వర్లు, మోతీలాల్, బాలసుబ్రహ్మణ్యం, సుధాకర్, ఆర్. సురేష్, కె. రవి కుమార్, వీర భద్రు, మహేష్ తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా పీవో స్పందిస్తూ పీవి నర్సింహారావు కాలనీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ద్వారకాపూరి కాలనీ నుండి పీవి కాలనీకి వచ్చే రోడ్డు గుంతల్లో వెంటనే మట్టి పోయిస్తానని ప్రహ్లాద్ ఏఐటీసీయు నాయకులకు హామీ ఇచ్చారు.

## కామేపల్లి వైకుంఠధామంలో క్లీనింగ్ పనులు



**కామేపల్లి, ఆగష్టు 21 ప్రభాతవార్త:** కామేపల్లి వైకుంఠధామంలో గురువారం పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ బి.తారాదేవి ఆధ్వర్యంలో పిచ్చి చెట్లు, ముళ్లపొదళ్లు తొలగించిన్నట్లు పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ తెలిపారు. గతంలో ఈదురుగాలులకు వైకుంఠధామం గదుల పైకప్పు లేచిపోయిన రేకుల విషయంను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు కృషిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది పెరుగు శ్రీను, అజ్మీర రమేష్, కన్నెబోయిన హనుమంతరావు, అజ్మీర నవీన్, అజ్మీర భక్తియా, శీలపాక శేషయ్య పాల్గొన్నారు.


## పానశాలలుగా మారిన ప్రాంగణాలు



*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో దాతల విరాళాలతో నిర్మించిన ప్రయాణీకుల ప్రాంగణాలు పానశాలలుగా మారాయి. లక్షలాది రూపాయలతో కొంత మంది దాతలు మరణించిన వారి జ్ఞాపకార్థంగా ప్రయాణీకులు, బాటసారుల రాకపోకలు చేసి వారి సౌకర్యార్థం బస్‌షెల్టర్లు నిర్మించారు. వాటిలో మద్యం ప్రియులు బెల్టు షాపుల వద్ద అడ్డాగా మార్చుకొని స్థావరాలుగా ఏర్పాటు చేసుకున్నారు. కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి, తెలగవరం, మర్లపాడు క్రాస్ రోడ్డు వద్ద, చెన్నూరు, లింగాల, వెన్నవల్లి తదితర గ్రామాలలో ఉన్న పంచాయితీ కార్యాలయాలు, పాఠశాలలను మద్యం ప్రియులు అడ్డాగా మార్చుకొని మద్యాన్ని సేవిస్తున్నారు. దీంతో ప్రయాణీకులకు, బాటసారులకు మద్యం ప్రియులు ఇబ్బంది కలిగిస్తున్నారు. దీనిపై సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రయాణీకులు, బాటసారులు కోరుతున్నారు.

## నీడనిచ్చే రహదారులు



*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని కల్లూరు పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పలు గ్రామీణ ప్రాంత రహదారులన్నీ నీడనిస్తూ ఆహ్లాదకరంగా మారాయి. జిడిబిపల్లి వద్ద, చెన్నూరు వద్ద, తాళ్ళూరు వెంకటాపురం వద్ద, యజ్ఞనారాయణపురం, ముచ్చవరం, బత్తులపల్లి, పేరువంచ, కొర్లగూడెం, నారాయణపురం, పోచవరం, పెద్దకోరుకొండి తదితర గ్రామాల వద్ద రహదారులు నీడనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇస్తుండటంతో ప్రయాణీకులకు, బాటసారులకు, వాహనదారులు స్వచ్ఛమైన గాలిని అనుభవిస్తున్నారు.

## వివాహానికి పూర్వ విద్యార్థుల చేయూత

*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*



కల్లూరు మండలం, గోకవరం గ్రామానికి చెందిన బి. రత్నసింగ్ ఆర్థిక ఇబ్బందులతో పాటు ఈ మధ్య కాలంలో తన సహధర్మ చారిణిని కూడా కోల్పోయి బాధపడు తున్న క్రమంలో కల్లూరులో తనతో పాటు హైస్కూల్/జూనియర్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ తోటి మిత్రుని కష్టాలను తెలుసుకొని చలించి అతని కుమార్తె వివాహానికి మంగళవారం రూ. 65 వేలు ఆర్థిక సహకారం అందించి చిన్ననాటి అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. వెంకట పుల్లయ్య, బొగ్గుల వెంకటరామిరెడ్డి, గుమ్మా నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగేంద్రబాబు, ఉస్మాన్, వెంకటేశ్వరరావు, సుబ్బు, పాపయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్, రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి...



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:
పెండింగ్ స్కాలర్‌షిప్స్, రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, మెస్ కాస్మోటిక్స్ ఛార్జీల పెంపుపై జిల్లాలో పర్యటిస్తున్నఉప ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరభద్రం డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను టెక్నికల్ యూనివర్సిటీ మార్చాలని, లేదా జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలగా గుర్తించాలని అన్నారు. వసతి గృహాలకు డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వాలని, మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, నెలకు ప్రీ మెట్రిక్ విద్యార్థులకు రూ.3 వేలు,పోస్టు మెట్రిక్ విద్యార్థులకు రూ.5 వేలు ఇవ్వాలని, జిల్లాలో నూతన ఇంటర్మీడియట్ కళాశాలలు, వసతి గృహాలు మంజూరు చేయాలని, విద్యారంగ సమస్యలపై మాట్లాడకపోతే ఉప ముఖ్యమంత్రి జిల్లాలో ఇదే చివరి పర్యటన అని హెచ్చరించారు. త్వరితగతిన గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఏజెన్సీ జిల్లాకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి జవహర్ నవోదయ పాఠశాలల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంచరణ్, విష్ణువర్ధన్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కావాల్సిన జ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులే

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 21 - ప్రభాతవార్త:
విద్యార్థులకు కావాల్సిన జ్ఞానాన్ని అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేసే వారికి మంచి భవిష్యత్తును అందించడంలో ఉపాధ్యాయులకు కీలకపాత్ర పోషిస్తారని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు రెండు



రోజుల పాటు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో నిర్వహించనున్న శిక్షనా తరగతులను ప్రారంభిస్తూ ముందుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన సామర్థ్యాలు అందించడంలో విశేష కృషి చేశారని, ప్రస్తుతం పదోన్నతి ద్వారా ఉన్నత పాఠశాలలకు వెళ్లడం వల్ల అక్కడ పరిస్థితులు, పిల్లలు, బోధన విధానాలు, పరీక్ష విధానాలు వేరుగా ఉంటాయని, కాబట్టి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలుపర్చడం ద్వారా మంచి భవిష్యత్తు తరాలని తయారు చేయాలని, కేవలం ఈ శిక్షణలోనే కాకుండా సీనియర్ ఉపాధ్యాయుల నుంచి నిరంతరం విషయాలను తెలుసుకొని నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. డీఈవో వెంకటేశ్వర చారీ, శిక్షణ సమన్వయ కర్తలు నాగరాజశేఖర్, 130 మంది పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు, 15 మంది సీఆర్పీలు పాల్గొన్నారు.

## 'ఎగ్జిట్' కోసం మంత్రి పొంగులేటికి వినతి



నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:
కోదాడ-ఖమ్మం నేషనల్ హైవేకు నేలకొండపల్లి గ్రామం వద్ద ఎగ్జిట్, ఎంట్రి సౌకర్యం కల్పించాలని కోరుతూ నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి నరేష్ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బుధవారం వినతిపత్రం అందచేసారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్టాండ్‌ను అన్ని సౌకర్యాలతో పున్నప్రారంభించాలి

నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:



నేలకొండపల్లి ఆర్‌టిసి బస్టాండ్‌ను అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తిరిగి పున్నప్రారంభించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) నేలకొండపల్లి మండల కమిటి డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాస్, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మండల నాయకులు చిర్రా బిక్షం, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, కే.వెంకటేశ్వర్లు బృందం వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందచేసారు. నేలకొండపల్లి బస్టాండ్ స్థలం ఫంక్షన్ పేరిట వేసిన లీజు టెండర్‌ను రద్దు చేయాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని, ఖమ్మంలో ఉన్న ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాలను నేలకొండపల్లి గ్రామంకు తరలించాలని, కట్టలమ్మ చెరువును కబ్జాదారుల నుంచి కాపాడి, చెరువుకట్టను ట్యాంక్‌బండ్‌గా అందంగా తీర్చిదిద్దాలని, చెరువు మధ్యలో బుద్దుడి విగ్రహం ఏర్పాటు చేయాలని, నేషనల్ హైవేకు నేలకొండపల్లి వద్ద ఎగ్జిట్ , ఎంట్రి సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ డ్రైవ్




కామేపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:
ఓపెన్ స్కూల్ అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా కామేపల్లి తహశీల్దార్,మండల ప్రజా పరిషత్ కార్యాలయం,రైతు వేదిక,సెర్ప్ కార్యాలయం,మండలవిద్యా వనరుల కేంద్రంలో బుధవారం ప్రచార,అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రచార పోస్టర్లను తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ ఆవిష్కరించారు.అర్హులైనవారు ఓపెన్ స్కూల్‌లో ప్రవేశం పొందాలని కోరారు.ఈ సదవకాశంను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేనిపాపారావు,కామేపల్లి సెంటర్ కో ఆర్డినేటర్ అమిరినేని దయానంద్,తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జ్యోతి,సిబ్బంది శ్రీను,మదన్,ఏపిఎం కట్ల సురేందర్‌బాబు,సెర్ప్‌సిసిలు కటికోల వీరభద్రం,పెరుగు మల్లయ్య,ఇనపనూరి ప్రసాద్,నలగాటి వీరయ్య,ఎన్నమాల సరోజని,మార్కపూడి రాంబాబు, పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## అర్హులైన రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ ఇవ్వాలి

### -మంత్రి పొంగులేటికి సిపిఎం నేతల డిమాండ్

నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:
అర్హులైన రైతులు అందరికి ఎటువంటి నిభందనలు లేకుండా రూ.2లక్షలు రుణమాఫీ అమలు చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వారు వినతిపత్రం అందచేసారు. నేలకొండపల్లి మండల ప్రజల సౌకర్యార్ధం జాతీయ రహదారి 365ఏకు ఎంట్రి, ఎగ్జిట్ సౌకర్యం కల్పించాలని, నేలకొండపలి గ్రామంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన నిరుపేద లబ్దిదారులకు ఇవ్వాలని, నెర్రలు బాసి శిధిలమౌతున్న నేలకొండపల్లి నూతన ఎక్సైజ్ స్టేషన్ భవనాన్ని తగిన మరమత్తులు జరిపించే విధంగా చర్యలు తీసుకుని ప్రారంభించాలని, ధరణికి సంభందించిన రైతుల భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మీ, మారుతి కొండలరావు, దుగ్గి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో ధర్నా, ప్రదర్శన, రాస్తారోకో



నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:
ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ పై సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాలమహానాడు చేపట్టిన భారత్ బంద్ పిలుపు మేరకు బుధవారం నేలకొండపల్లి నందు మండల మాలమహానాడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో, ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. తొలుత నేలకొండపల్లి పిఎస్ఆర్ సెంటర్ నందు వారు రాస్తారోకో చేసారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయం వరకు వారు ప్రదర్శనగా వెళ్ళి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్ఐ రవికుమార్‌కు వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మాలమహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం, నాయకులు చింతమల్ల మట్టయ్య, బైరం సుందరరావు, నోచిన లక్ష్మయ్య, దుంపల సుధాకర్, పాలపాటి అశోక్, దుంపల బాలస్వామి, ఆలపాటి రమేష్, దుంపల రంజిత్, నోసిన లెనిన్, బట్టపోతుల కిరణ్, గారెపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:



అర్హులైన రైతులు అందరికి ఎటువంటి నిభందనలు లేకుండా ప్రభుత్వం వెంటనే రూ.2లక్షల రుణమాఫీని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 22వ తేదీ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా రుణమాఫీ రాని రైతులు, ప్రజలు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా



## గత పదేళ్లు అభివృద్ధి పనులు లేక ఇబ్బందులు పడ్డాం
## జమలాపురాన్ని రాష్ట్రానికి ఒక పర్యాటక కేంద్రంగా మారుస్తా
## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం/మధిరరూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

గత పది సంవత్సరాలు అభివృద్ధి పనులు లేక చాలా ఇబ్బందులు పడ్డామని ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ జమలాపురాన్ని రాష్ట్రానికి ఒక పర్యాటక కేంద్రంగా మార్చే ప్రణాళికలు సిద్ధం చేశానని, చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టూరిస్టులు రెండు రోజులపాటు జమలాపురంలో గడిపేలా ప్రణాళికలు సిద్ధం చేశానని తెలిపారు. జమలాపురంను టూరిజం ప్రాజెక్టుగా ప్రకటించినప్పటికీ గత పాలకుల అలసత్వం వల్ల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జమలాపురం చెరువు ఆహ్లాదకరంగా ఉండేలా అనుతులు మంజూరు చేశానని, త్వరలోనే పనులకు శంకుస్థాపన చేస్తానని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ఎడమకాల్వ నుంచి అధికారికంగా తూము ఏర్పాటుచేయించి జమలాపురం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారుస్తానని పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలాన్ని సాగర్ మూడో జోన్ నుంచి రెండో జోన్‌లోకి మార్చి మండలంలో ఎక్కడా సాగు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటానన్నారు. రెండో జోన్‌లోకి మార్చేందుకు అవసరమైన సర్వేలు, మ్యాపులు ప్రభుత్వానికి సమర్పిస్తున్నానని, త్వరలోనే జీవో విడుదల చేయటం జరుగుతుందని ఇందుకుగానూ బడ్జెట్లో అవసరమైన నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండలంలో రోడ్లు వేసి ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు వీలుగా రహదారులను నిర్మిస్తానని, మండలం మొత్తాన్ని ఒక రింగ్‌రోడ్డులా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. కట్లేరు ఆధునీకరణకు నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే రైతులకు ఏకకాలంలో రూ.రెండులక్షల రుణమాఫీ చేసిన తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీని అరకొరగా చేసిందని విమర్శించారు. రైతులకు పెరిగిన వడ్డీతో సహా తమ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. బ్యాంకు అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు అందరికి రుణమాఫీ చేశామని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఇదో చారిత్రాత్మకమైన ఘట్టమని పేర్కొన్నారు. అవగాహన లేని వాళ్లు అవాకులు, చావాకులు పేలుస్తూ ఛాలెంజ్ చేస్తున్నారని ఆరోపించారు. పదేళ్లలో రూ.లక్ష కూడా రుణమాఫీ చేయకుండా సిగ్గు, ఎగ్గు లేకుండా హరీష్‌రావు, కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు సంవత్సరానికి రూ.20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, సముద్రాల పురుషోత్తం, రాజీవ్‌గాంధీ, మాజీ ఎంపీపీ శిరీష తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి
## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో చేపట్టి దరఖాస్తు చేసిన హైదరాబాద్ ఖమ్మంకు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దత్తత అనేది ఒక వరమని, అనాధలు అయినటువంటి పిల్లలను తీసుకుని వారికి మంచి భవిష్యత్తును ఇవ్వటమే కాకుండా ఆ పిల్లలకి కూడా మంచి తల్లిదండ్రులతో కూడిన కుటుంబం ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు. దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారన్నారు. దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ, కోనటం కాని జరిగితే వారికి 5 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష దాంతో పాటు ఒక లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని ఆయన తెలిపారు. చట్ట ప్రకారమే మాత్రమే దత్తత తీసుకోవాలని శిశు గృహలో ఉన్న పిల్లల్ని చట్ట ప్రకారం దత్తతకి ఇవ్వనున్నట్లు పిల్లలు దత్తత కావాలనుకున్న ఖమ్మం జిల్లాకు సంబంధించిన వారు మాత్రమే ఖమ్మం శిశు గృహ ద్వారా, బందుత్వ దత్తత కావాలనుకున్న వారు జిల్లా బాలల పరిరక్షణ విభాగంను సంప్రదించాలని ఆయన అన్నారు. దత్తత పట్ల ఆసక్తిగలవారు హెచ్‌టిటిపిఎస్/సిఏఆర్ఏ.డబ్ల్యూసిడి.గౌట్.ఇన్ నందు రిజిస్ట్రర్ చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# నేడు గూడూరి సీతారాము దశదినకర్మలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జయభారతి ఆసుపత్రిని స్థాపించి అనేక సంవత్సరాలుగా వైద్యసేవలు అందిస్తున్న డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు మాతృ మూర్తి గూడూరి సీతారాము (76) ఈ నెల 12వ తేదీన అనగా సోమవారం ఉదయం 11 గంటలకు మరణించి విషయం విధితమే. కాగా సీతారాముమ్మ దశదినకర్మలు



గురువారం (నేడు) జయభారతి ఆసుపత్రి నందు నిర్వహించనున్నారు. హఠాత్తుగా మరణించిన అనం సీతారాముమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించలేని వారు గురువారం దశదినకర్మల్లో పాల్గొనాల్సిందిగా డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు కోరారు. కాగా గూడూరు సీతారాముమ్మ దశదినకర్మలకు పట్టణ ప్రముఖులు, వైద్యులు, ఉమ్మడి జిల్లా రాజకీయ ప్రముఖులు హాజరై సీతారాముమ్మకు నివాళులు అర్పించనున్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన ఎంపీఓ కార్యదర్శి

**ఆళ్లపల్లి అగష్టు 21 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలో ఎంపీఓ బత్తిన శ్రీనువాస్, మర్కోడు కార్యదర్శి నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబి వలలో చిక్కారు. బుధవారం మర్కోడు గ్రామానికి చెందిన మాజి ఉప సర్పంచ్ కుర్రకమల గతం నుండి కాంట్రాక్ట్ పనుల చేయడంతో బిల్లుల మంజూరు కోసం ఎంపీఓ బత్తిన శ్రీనువాస్ మర్కోడు కార్యదర్శికి



రూ.15000 లంచం ఇస్తుండగా పథకం ప్రకారం ఏసీబి డీఎస్పి రమేష్ ఏసీబి సీఐ రాజశేఖర్ వలపన్ని పట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరు లంచం అడిగినా తాము ప్రజల పక్షాన్నే ఉంటాం, ఏసీబి టోల్ ఫ్రీ 1064 నెంబర్‌కి ఫోన్ చేయండి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రతీష్ మల్లేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.


# విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : కూసుమంచి, తిరుమలాయపాలెం, వైరా టౌన్, ఏన్కూరు, ఖమ్మం టౌన్, అర్బన్, క్రైం, వ్యవసాయం,
భద్రాద్రి కొత్తగూడెం : సుజాతనగర్, మణుగూరు రూరల్,

వార్త
సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364